


www.vibharenews.com

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL    ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి    శుక్రవారం 04 జూన్ 2021    సంపుటి : 02    సంచిక :318    పేజీలు : 4    వెల : రూ 3-00


## ఇళ్ల పట్టాల పంపిణీలోనే వైసీపీ నేతలు వేలకోట్లు మింగేశారు: కాలవ

అమరావతి: పేదలకు ఇళ్ల పేరుతో సీఎం జగన్ రెండేళ్లుగా.. శంకుస్థాపనలకే పరిమితమయ్యాడని టీడీపీ నేత కాలవ శ్రీనివాసులు దుయ్యబట్టారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఏటా 5 లక్షల ఇళ్లు నిర్మిస్తామన్న హామీ ఏమైంది? అని ప్రశ్నించారు. ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలిస్తానని చెప్పిన జగన్.. ఇప్పుడు 30 వేలు ఇస్తామంటున్నాడని చెప్పారు. పేదలకు సొంతంగా ఇళ్లు నిర్మించుకునే శక్తి ఉందా? అని ప్రశ్నించారు. ఇళ్ల పట్టాల పంపిణీలోనే వైసీపీ నేతలు వేలకోట్లు మింగేశారని ఆరోపించారు. ఇళ్ల పట్టాల్లో అవినీతిని నిరూపించడానికి టీడీపీ సిద్ధంగా ఉందని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

# దేశ చరిత్రలోనే ప్రథమం.. కొత్త చరిత్రకు సీఎం జగన్ శ్రీకారం



### ఏపీలో గృహ నిర్మాణాల మహోత్సవం
### రాష్ట్రంలో ఇళ్లు లేని పేదవారు ఎక్కడా ఉండకూడదు
### పేదవాడి సొంతింటి కల నిజం చేస్తున్నాం
### వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్

అమరావతి: దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని చరిత్రాత్మక ఘట్టానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. గురువారం తన క్యాంప్ ఆఫీసు నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు. చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో రాష్ట్రంలో ఒకేసారి 30.76 లక్షల మంది అక్కచెల్లెమ్మల పేరుతో ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి రికార్డు సృష్టించిన ప్రభుత్వం.. ఇప్పుడు కేవలం రెండు విడతల్లోనే వీరందరికీ పక్కా ఇళ్లు నిర్మించేందుకు పూనుకుంది. ఇందులో భాగంగా మొదటి దశలో రూ.28,084 కోట్ల వ్యయంతో 15,60,227 ఇళ్ల నిర్మాణాన్ని ఈ రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇళ్లు లేని పేదవారు ఎక్కడా ఉండకూడదన్నారు. పేదవారి సొంతిళ్లు కల నిజం చేస్తున్నామన్నారు. పండగ వాతావరణంలో ఇళ్ల నిర్మాణానికి పునాదులు వేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.“175 నియోజకవర్గాల్లో మొదటి దశలో గృహ నిర్మాణాలు చేపడుతున్నాం. తొలి విడతలో రూ.28,084 కోట్లతో 15.60 లక్షల పక్కాగృహాల నిర్మాణం చేపడుతున్నాం. వచ్చే ఏడాది జూన్ 22 కల్లా తొలి దశ గృహ నిర్మాణాల పనులు పూర్తి చేస్తాం. రెండో దశలో రూ.22,860 కోట్లతో 12.70 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపడతాం. రెండు దశలు కలిపి రూ.50,940 కోట్లతో 28.30 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నాం.ాహీూతో అనుసంధానం చేసుకుని గృహ నిర్మాణాలు చేపడుతున్నాం. 17 వేల వైఎస్ఆర్ జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మిస్తున్నామనివవ సీఎం జగన్ పేర్కొన్నారు.17 వేల వైఎస్ఆర్ జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మిస్తున్నాం. 31 లక్షల కుటుంబాలకు స్థిరాస్తి ఇవ్వడమే కాకుండా ఇళ్లు కట్టించి ఇస్తున్నాం. విశాలమైన రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్‌గ్రౌండ్ విద్యుత్, తాగునీరు, ఇంటర్‌నెట్ సౌకర్యాలతో జగనన్న కాలనీలు ఏర్పాటు చేస్తున్నామని సీఎం వివరించారు. “17005 వైఎస్ఆర్ జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.32,909 కోట్లు కేటాయించాం. 340 చ.అడుగుల ఇంటిలో ఒక బెడ్ రూమ్, హాల్, కిచెన్, బాత్‌రూమ్, వరండా ఏర్పాటు చేస్తాం. రెండు ఫ్యాన్లు, రెండు ట్యూబ్‌లైట్లు, 4 బల్బులు, ఒక సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేస్తాం. ఇళ్లు మంజూరు చేసిన మహిళలకు మూడు అప్షన్లు ఇచ్చాం. మొదటి ఆప్షన్: అవసరమైన నిర్మాణ సామగ్రిని ప్రభుత్వం సమకూరుస్తుంది. రెండో ఆప్షన్: అవసరమైన నిర్మాణ సామగ్రిని లబ్దిదారులే తెచ్చుకునేలా స్వేచ్ఛ. మూడోఆప్షన్: ప్రభుత్వం నిర్దేశించిన నిర్మాణ సామగ్రితో పాటు ఇంటి నిర్మాణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుందనివవ సీఎం అన్నారు.ప్రతి నలుగురిలో ఒకరికి పక్కా ఇంటితో పాటు ఇంటి స్థలం అందజేస్తున్నాం. 30 రకాల పనులు చేసే వారికి సొంత గ్రామాల్లోనే ఉపాధి లభిస్తుంది. దాదాపు 21.70 కోట్ల పనిదినాలు కల్పించబోతున్నాం. ప్రతి ఇంటికి 20 టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తున్నాం. గ్రామాలు, పట్టణాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆర్థిక భారం తగ్గించేందుకు మార్కెట్ ధర కన్నా తక్కువ ధరకే ఇంటి సామగ్రి ఇస్తున్నాం. సిమెంట్‌ను రూ.225 లకే తగ్గించి ఇస్తున్నాం. స్టీలు రేట్లు తగ్గించి ఇస్తున్నాం. నాణ్యతతో కూడిన సామగ్రిని రివర్స్ టెండరింగ్ ద్వారా అందిస్తున్నాం. మండల, గ్రామ స్థాయిలో గోదాములు ఏర్పాటు చేసి వీటిని అందుబాటులో తెస్తున్నాం.ఇళ్ల నిర్మాణం పూర్తయితే సదుపాయాల రూపంలో ప్రతి ఇంటికి రూ.లక్షన్నర ఖర్చు చేస్తున్నాం. ఇంటి నిర్మాణం కోసం రూ.1.8 లక్షలు ఇస్తున్నాం. దాదాపు రూ.7 లక్షల విలువైన ఇంటి స్థలం ఇచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అగ్రకుల్లాలోని పేదవారికి కాలనీలు పూర్తయ్యేసరికి.. రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఆస్తి సమకూరుతుంది. మొత్తంగా రాష్ట్రంలో ఎకనామిక్ బూస్ట్ వస్తుంది. అర్హత ఉండి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లోనే అన్ని అర్హతలు పరిశీలించి మంజూరు చేస్తాం. అన్ని జిల్లాల్లో హౌసింగ్‌కు జాయింట్ కలెక్టర్ ఉండేలా ఉత్తర్వులు జారీ చేశాం. కేవలం గృహ నిర్మాణాల పర్యవేక్షణను హౌసింగ్ జేసీ చూస్తారనివవ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.“3.74 లక్షల మంది మహిళలకు ఈ రోజు న్యాయం చేయలేక పోతున్నాం. కొంత మంది దుర్బుద్ధితో కోర్టుల్లో కేసులు వేశారు. ఈ కేసులను పరిష్కరించేందుకు కొంత సమయం పడుతుంది. కోర్టులు సెలవుల్లో ఉన్నాయి. కోర్టులు తెరిచిన వెంటనే దీన్ని ప్రాధాన్యత అంశంగా తీసుకుని 3.74 లక్షల మంది మహిళలకు న్యాయం చేస్తామనివవ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

### పలుచోట్ల ఉరుములు,మెరుపులతో గాలివాన
### పిడుగుపాటుకు బాలుడు మృత్యువాత
### విశాఖ జిల్లాలో పిడుగుపాటుకు 13 ఆవుల మృతి
### తెలంగాణకు వర్ష సూచన ఉందన్న వాతావారణ శాఖ



హైదరాబాద్/అమరావతి,జూన్3): తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. వేర్వేరు ప్రాంతాల్లో పిడుగుపాటుకు ఇద్దరు మరణించారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖ వంటి ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడి వర్షం కురిసింది. రోడ్లన్నీ వర్షానికి జలమయం అయ్యాయి. అయితే కర్ఫ్యూ ఆంక్షల వల్ల ప్రజలు బయటకు రాకపోవడంతో ట్రాఫిక్ సమస్య ఎదురుకాలేదు. కృష్ణా జిల్లా ముస్తాబాద శివారు వ్యవసాయ క్షేత్రంలో నరసింహారావు అనే రైతు ట్రాక్టర్‌తో బ్లేడ్ వేస్తున్న సమయంలో పిడుగుపడింది. దీంతో ఆయన అక్కడికక్కడే మరణించాడు. అలాగే ముసునూరులో పిడుగు పాటుకు కొప్పుల హరికృష్ణ అనే బాలుడు మృతి చెందాడు. పొలం నుంచి ఇంటికి వస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. 11 ఏళ్ల బాలుడు మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి. నిడమానూరు గ్రామంలో పిడుగుపాటుకు ఐదేళ్ల పాపకు స్వల్ప గాయాలు అయ్యాయి. మరోవైపు గన్నవరం మండలం, టేంపల్లి పంట పొలంలో పిడుగుపడి తాటిచెట్టు దగ్ధమైంది. ఏలూరులో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలుల ప్రభావానికి నగరంలో పలుచోట్ల చెట్లు నేలకూలాయి. కొన్నిచోట్ల విద్యుత్ వైర్లపై చెట్లు కూలిపోయాయి. దీంతో ముందుజాగ్రత్త చర్యగా నగరంలో అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. భారీ వర్షంవల్ల పలురోడ్లు జలమయమయ్యాయి. విశాఖ ఏజెన్సీలో పిడుగుపాటుకు పశువులు మృతిచెందగా ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటనలో 13 ఆవులు చనిపోయాయి. కడప జిల్లాలోని వేంపల్లె మండలంలో భారీ వర్షం కురిసింది. గండి పాపాగ్ని నదికి వర్షపు నీరు వచ్చి చేరాయి. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల వేరుశనగ పంట నీట మునిగింది. జిల్లాలో 88 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు పూర్తిగా తడిచిపోయాయి. దీంతోరైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇదిలావుంటే నైరుతి రుతుపవనాలు వెంటనే తాకనున్నాయని హైదరాబాద్ వాతావరణ అధికారి నాగరత్నం నాయుడు అన్నారు. గురువారం మాట్లాడుతూ కేరళ తీరాన్ని నైరుతి రుతుపవనాలు తాకుతాయని తెలిపారు. జూన్ రెండో వారంలో రుతుపవనాలు తెలుగు రాష్ట్రాలను తాకుతాయన్నారు. సాధారణ పరిస్థితులు ఈసారి ఉంటాయని... ఒకటి రెండు సార్లు అల్పపీడన ద్రోణి ఏర్పడే అవకాశాలు ఉంటాయని చెప్పారు. సమృద్ధిగా వర్షాలు పడతాయని తెలిపారు.

# టీఈటీ క్వాలిఫయింగ్ సర్టిఫికేట్ చెల్లుబాటు ఇకపై జీవిత కాలం : కేంద్ర విద్యా శాఖ మంత్రి

న్యూఢిల్లీ : టీచర్ ఉద్యోగార్థులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీఈటీ) క్వాలిఫయింగ్ సర్టిఫికేట్ అభ్యర్థి జీవిత కాలం చెల్లుతుందని ప్రకటించింది. గతంలో దీని చెల్లుబాటు కాలం ఏడేళ్ళు ఉండేది, తాజాగా దీనిని జీవిత కాలానికి పొడిగించింది. ఈ పొడిగింపు 2011 నుంచి వర్తిస్తుందని చెప్పడం మరొక గొప్ప శుభవార్త.కేంద్ర విద్యా శాఖ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ ‘నిషాంక్‌వ గురువారం వెల్లడించిన వివరాల ప్రకారం, టీఈటీ క్వాలిఫయింగ్ సర్టిఫికేట్ చెల్లుబాటు సమయాన్ని ఏడేళ్ళ నుంచి జీవిత కాలానికి పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పొడిగింపు 2011 నుంచి వర్తిస్తుంది. ఇప్పటికే ఏడేళ్ళ కాలం పూర్తయిన అభ్యర్థులకు కొత్తగా టీఈటీ సర్టిఫికేట్లను జారీ చేయడానికి లేదా, పాతవాటిని రీవ్యాలిడేట్ చేయడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలని రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం కోరింది. ఉపాధ్యాయ వృత్తిలో కెరీర్ కోసం శ్రమించేవారికి ఉద్యోగావకాశాలను పెంచడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు రమేశ్ పోఖ్రియాల్ చెప్పారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా నియమితులుకావాలంటే టీఈటీలో ఉత్తీర్ణులవడం తప్పనిసరి. 2011 ఫిబ్రవరిలో నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) జారీ చేసిన



మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు టీఈటీని నిర్వహిస్తాయి. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి జారీ చేసే సర్టిఫికేట్లు ఆ పరీక్ష పాసైన తేదీ నుంచి ఏడేళ్ళపాటు చెల్లుబాటవుతుంది.

# దేశంలో కొత్తగా 1.34లక్షల కరోనా కేసులు

న్యూఢిల్లీ : దేశంలో కరోనా కేసులు వరుసగా రెండో రోజు స్వలంగా పెరిగాయి. మరో వైపు కరోనా మరణాలు మూడువేల దిగువకు చేరాయి. గడిచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా 1,34,154 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని కేంద్ర కుటుంబ, ఆరోగ్యమంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది.



కొత్తగా 2,11,499 మంది బాధితులు వైరస్ నుంచి కోలుకున్నారని చెప్పింది. మరో 2,887 మంది వైరస్ బారినపడి ప్రాణాలు కోల్పోయారని పేర్కొంది. కొత్తగా నమోదైన కేసులతో దేశంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 2,84,41,986కు చేరింది. మొత్తం 2,63,90,584 మంది బాధితులు కోలుకోగా.. ఇప్పటి వరకు 3,37,989 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం దేశంలో 17,13,413 యాక్టివ్ కేసులు ఉన్నాయని చెప్పింది. టీకా డ్రైవ్‌లో భాగంగా ఇప్పటి వరకు 22,10,43,693 డోసులు పంపిణీ చేసినట్లు వివరించింది.

# టాప్-5 రా(ష్ట్రాల జాబితాలో ఏపీ

### 2020-21 ఏడాదికిగానూ రా(ష్ట్రాల వారీగా ర్యాంకులు
### విడుదల చేసిన నీతిఆయోగ్
### పలు అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన ఏపీకి ర్యాంకులు

విజయవాడ: ఐరాస-సమ్మిళిత అభివృద్ధి ఇండియా ఇండెక్స్ టాప్-5 రా(ష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ నిలిచింది. సుస్థిర ఆర్థికాభివృద్ధిలో 2020-21 ఏడాదికిగానూ రా(ష్ట్రాల వారీగా నీతి ఆయోగ్ ర్యాంకులు విడుదల చేసింది. పలు అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన ఏపీ.. టాప్-5 రా(ష్ట్రాల జాబితాలో నిలిచింది. 72 పాయింట్లతో మూడోస్థానం దక్కించుకుంది. గతేడాదితో పోలిస్తే 5 పాయింట్లు అధికంగా ఏపీ సాధించింది. క్లీన్ ఎనర్జీ విభాగంలో ఏపీ టాప్ ర్యాంక్ సాధించగా, ఓవరాల్‌గా ఫ్రంట్ రన్నర్ రా(ష్ట్రాల జాబితాలో ఏపీ నిలిచింది. 2018తో పోలిస్తే గణనీయంగా ఏపీ పనితీరు మెరుగుపడింది.





# సీఎం ఎక్కడినుంచైనా పాలన చేయొచ్చు: బొత్స

తాడేపల్లి: రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమగ్రాభివృద్ధి చెందాలన్నదే తమ విధానమని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. మూడు రాజధానులపై అసెంబ్లీలో చట్టం చేశామని చెప్పారు. కొందరు కావాలనే కోర్టులకు వెళ్లి ఆలస్యం చేశారని అన్నారు. అడ్డంకులను అధిగమించి త్వరలోనే అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తామని చెప్పారు. న్యాయస్థానాల్లో అడ్డంకులను త్వరలోనే అధిగమిస్తామని తెలిపారు. సీఎం ఎక్కడినుంచైనా పాలన చేయొచ్చని పేర్కొన్నారు. రాజ్యాంగం, చట్టాన్ని గౌరవిస్తూ ముందుకెళ్తామని బొత్స తెలిపారు. పేదలకు ఈ రోజు ఒక శుభదినమని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరికీ ఇల్లుండాలనే సంకల్పంతో ముందుకు వెళ్లుతున్నారని తెలిపారు. 15లక్షల ఇళ్ల నిర్మాణాలకు ఈ రోజు శ్రీకారం చుట్టారని చెప్పారు. అవి లే అవుట్లు కాదని, గ్రామాలు, పట్టణాలుగా మారుతున్నాయని చెప్పారు. వైఎస్సార్ తర్వాత సీఎం జగన్ పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేపట్టారని గుర్తుచేశారు. కాలనీలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నారని చెప్పారు. కావాల్సిన మెటీరియల్ తక్కువ ధరకు తాము సమకూరుస్తున్నామని చెప్పారు. విశాఖపట్నం పరిపాలన రాజధాని విషయంలో ఎందుకు సందేహాలు వస్తున్నాయని అన్నారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే తమ పార్టీ, సీఎం వైఎస్ జగన్ సంకల్పం అని గుర్తుచేశారు. దాని కోసం చట్టం కూడా చేశామని, కొంత మంది దుష్టశక్తులు అడ్డుకుంటున్నాని మండిపడ్డారు. ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, విశాఖ పరిపాలన రాజధానిగా తాము ఏదైతే చెప్పామో అది జరిగి తీరుతుందని స్పష్టం చేశారు.




# ఏపీలో కొత్తగా 11,421 కరోనా కేసులు, 81 మరణాలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొవిడ్ సెకండ్ వేవ్ కొనసాగుతోంది. గడచిన 24 గంటల్లో 86,223 శాంపిల్స్ పరీక్షించగా 11,421 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. కరోనా వల్ల మరో 81 మంది ప్రాణాలు కోల్పోయారు. 24 గంటల్లో 16,223 మంది కొవిడ్ నుంచి పూర్తిగా కోలుకున్నారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల సంఖ్య 1728577కు చేరింది. ప్రస్తుతం 138912 మంది కొవిడ్ బాధితులు చికిత్స పొందుతున్నారు. ఇవాల్టి వరకు కరోనా బారిన పడి మరణించిన వారి సంఖ్య 11213కు పెరిగింది.

# టెన్త్, ఇంటర్ పరీక్షల వాయిదాపై హైకోర్టులో విచారణ

అమరావతి: టెన్త్, ఇంటర్ పరీక్షల వాయిదాపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో నేడు విచారణ జరిగింది. ఇప్పటికే టెన్త్, ఇంటర్ పరీక్షలు వాయిదా వేశామని ప్రభుత్వం తెలిపింది. జులైలో పరీక్ష నిర్వహణపై సమీక్ష జరుపుతామని ప్రభుత్వం వెల్లడించింది. పరీక్షలకు 15 రోజుల ముందే సమాచారం ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు జూన్ 30కి వాయిదా వేసింది.



# సంపాదకీయం

శుక్రవారం 04 జూన్ 2021

## టీమ్ ఇండియా నినాదంగానే మిగులుతోందా

ప్రధానిగా నరేంద్రమోడీ బాధ్యతలలో ఏడేళ్లు పూర్తయ్యాయి. పార్టీ పరమైన అజెండాను పూర్తి చేయడంలో దాదాపు సఫలీకృతమయ్యారు. గతంలో ఎన్డీఏ కు నాయకత్వం వహించిన ప్రధాని వాజపేయికి ఆ అదృష్టం దక్కలేదు. ఈ క్రెడిట్ మోడీ కే దక్కుతుంది. కానీ ప్రజాజీవన స్తితిగతులను మెరుగుపరచడంలో వైఫల్యం చెందారు. ఏకపక్ష ధోరణి,రాష్ట్రాలతో ఘర్షణాత్మక వైఖరి, తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న చందంగా ప్రవర్తించే మొండితనం. మొత్తం కలిసి సర్కారుపై అసంతృప్తికి, ప్రజల ఆగ్రహావేశాలకు బీజాలు వేస్తున్నాయి. భావోద్వేగాలు, ప్రతీకాత్మక చర్యల ద్వారానే ప్రజలను ఆకట్టుకోవచ్చునుకునే ప్రయత్నాలు క్రమేపీ వికటిస్తున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. ఏడేళ్ల పాలనలో దేశం ఏం సాధించిందన్న ప్రశ్న వేసుకుంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సమాధానం తన్నుకుని వస్తుంది. తొలి అయిదేళ్లలో అంతర్జాతీయంగా వచ్చిన ప్రతిష్ఠ సైతం ఇటీవలి కాలంలో మసకబారింది. మోడీ రూపంలో ప్రజలు ఊహించిన, ఆశించిన అద్భుతం అయోమయంగా కళ్లకు కడుతోంది. నిస్సహాయ భారత్ నిట్టూర్పులు విడుస్తోంది. బలమైన కేంద్రీకృత అధికారాలను గుప్పెట్లో పెట్టుకున్న భారత ప్రభుత్వమే దేశంలో నేటి దుస్థితికి కారణమని ప్రతి ఒక్కరూ అభిశంసిస్తున్నారు. భారతీయ జనతాపార్టీ మూల సిద్దాంతాల ప్రాతిపదికన పాలించడానికే నరేంద్రమోడీ ప్రయత్నించారు. ఉమ్మడి పౌర స్మృతి మినహా మిగిలిన పార్టీ అజెండాను సాకారం చేయగలిగారు. అంతవరకూ పార్టీ శ్రేణులకు సంతృప్తినిచ్చారనే చెప్పాలి. అయోధ్య రామాలయ నిర్మాణం, జమ్ము కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి రద్దు వంటి అంశాలు ఏ ఇతర ప్రభుత్వంలోనూ సాధ్యమయ్యే అంశాలు కావు. దీర్ఘకాలంగా ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన విషయాలు. ఒక్కసారి వాటికి పరిష్కారం లభించిన తర్వాత అవి తమ ప్రాధాన్యాన్ని కోల్పోతాయి. అందుకే ఇప్పుడు ప్రజల మనోపథంలో బీజేపీ అజెండా ప్రాధాన్యం కోల్పోయింది. తమ జీవన ప్రమాణాలను ఎంతమేరకు ప్రభుత్వం మెరుగుపరచగలిగిందనే ప్రశ్నలు ప్రజానీకం నుంచి తలెత్తుతున్నాయి. నిరుద్యోగం దేశంలో గతంలో ఎన్నడూ లేని స్తాయికి చేరింది. మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలు నినాదాలకే పరిమితమయ్యాయి. పేదరికం మరింతగా పెరిగింది. ఆరోగ్యం, విద్య మరింత ఖరీదైన వ్యవహారాలుగా రూపుదాల్చాయి. మౌలిక వసతులను పూర్తిగా గంపగుత్తగా ప్రయివేటుకు కట్టబెట్టే ప్రయత్నాలే సాగాయి. గతంలో వాజపేయి హయాంలో స్వర్ణ చతుర్భుజి వంటి ప్రాజెక్టుల ద్వారా మౌలిక వసతుల కల్పన, ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటు వంటివి చెప్పుకోదగ్గ విజయాలు. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, అదుపులో ద్రవ్యోల్బణం కూడా ఆనాటి సంకీర్ణ ప్రభుత్వం సాధించిన విజయమే. అటువంటి ట్రాక్ రికార్డు మోడీ హయాంలో కనిపించడం లేదు.ప్రధానిగా మోడీ తీసుకునే నిర్ణయాలన్నీ ఏకపక్షంగా ఏదో అద్భుతం జరగబోతోందన్నట్లు భ్రమ కల్పించడం విశేషం. చివరకు బారత చరిత్రలోనే మిరకిల్ అని ప్రధాని భావించిన అనేక నిర్ణయాలు అభాసుపాలయ్యాయి. వికటించాయి. ప్రజలే బాధితులుగా మిగిలిపోయారు. నోట్ల రద్దు అందుకు ఒక పెద్ద ఉదాహరణ. కొన్ని నెలలపాటు ప్రజలకు ఉపాధి లోపించింది. అసంఘటిత రంగం అస్తవ్యస్తమైపోయింది. నోట్ల రద్దు వల్ల లభించిన ప్రయోజనమేమిటనే దానిపై ఇప్పటికీ కేంద్రం వద్ద సమాధానం లేదు. అదే విధంగా కొన్ని గంటల వ్యవధిలోనే కరోనా పేరు చెప్పి గడచిన ఏడాది ప్రకటించిన లాక్ డౌన్. ఈ ఒక్క చర్యతో భారత ప్రజలను రోడ్డున పడేసింది కేంద్రప్రభుత్వం. నోట్ బంద్ కావచ్చు. కరోనా లాక్ డౌన్ కావచ్చు. అన్నిటికీ ప్రజలే బలి పశువులు. తమ చర్యల వల్ల ప్రజలు ఇక్కట్ల పాలవుతుంటే తప్పు జరిగిందనే పశ్చాత్తాపం సైతం కేంద్ర ప్రభుత్వంలో కనిపించదు. పర్యవసాలను ఆలోచించకుండా ప్రజాజీవితాలతో ప్రయోగాలు చేయడం స్వతంత్ర బారత చరిత్రలో ఈ ప్రభుత్వంలోనే కనిపిస్తుంది.వాజపేయి హయాంలో రాష్ట్రాలతో సుహృద్భావ సంబంధాలు నెరపడానికే కేంద్రం ప్రయత్నించింది. కాంగ్రెసు పాలనలోని రాష్ట్రాలతో సైతం ఆ నాటి ప్రభుత్వం సమన్వయంతోనే వ్యవహరించేది. మోడీ హయాంలో రాష్ట్రాలతో గిల్లికజ్జాలు, పేచీలు పెరిగిపోయాయి. రాజకీయ ఆధిపత్య ధోరణి రాష్ట్రాల హక్కులను హరించి వేస్తోంది. కేంద్రం తీసుకునే ఏకపక్షనిర్ణయాలకు వంత పాడటం మినహా ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో రాష్ట్రాలు గిలగిలలాడుతున్నాయి. గొంతెత్తి ప్రశ్నించే నేతలు, రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కోక తప్పడం లేదు. మరోవైపు వ్యవస్థలను నిర్వీర్యం చేయడం , గుప్పెట్లో పెట్టుకోవడం జరుగుతోంది. ఎన్నికల కమిషన్ తన స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతుందనే విమర్శకు ఇటీవల బెంగాల్ ఎన్నికలు అద్దం పట్టాయి. న్యాయ వ్యవస్థ పట్ల కూడా బెదిరింపు ధోరణిలోనే కేంద్రం వ్యవహరిస్తోంది. కరోనా సమయంలో కేంద్రం సరిగా వ్యవహరించడం లేదని న్యాయస్థానం అభిప్రాయపడితే , మీ జోక్యం అవసరం లేదన్న రీతిలో కేంద్రం స్పందించింది. ఇక మిగిలిన వ్యవస్థలన్నీ జీ హుజూర్ గానే మారిపోయాయి. జీఎస్టీ పరిహారాల చెల్లింపు మొదలు , టీకాల కొనుగోలు వరకూ రాష్ట్రాలతో విభేదాలే కొనసాగుతున్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలో ప్రవచించిన టీమ్ ఇండియా, సహకార సమాఖ్య వంటి పదాలు మొక్కుబడి తంతుగా మిగిలిపోయాయి. అధికారం శాశ్వతం కాదు.. కానీ నెలకొల్పే సంప్రదాయాలు, ప్రజల జీవితంలో తెచ్చిన మార్పులే నాయకులను చరిత్రలో శాశ్వతం గా నిలుపుతాయి. ఉత్తేజ పూరిత ఉపన్యాసాలు, హావభావాలు, వేషధారణలు, సింబాలిక్ చర్యలు, భావోద్వేగాలు తాత్కాలికంగా రక్తి కట్టించవచ్చు. కానీ ప్రజలకు ఒక్క పూట ఉపాధికి కూడా ఉపయోగపడవు.

# ఏపీలో ఇద్దరూ.. ఇద్దరే

విజయవాడ, జూన్ 3, (న్యూస్ పల్స్)ఏపీలో రాజకీయం రెండు పార్టీల మధ్యనే ఉంది. అది కూడా ఇద్దరు నాయకుల వ్యక్తిగత పోరులాగా కనిపిస్తోంది. ఏపీలో రెండు కుటుంబాలు, రెండు కులాలు ఇలా ఎన్ని చెప్పుకున్నా వైఎస్ నారా ఫ్యామిలీల చుట్టూనే మొత్తం ఏపీ రాజకీయం అల్లుకుపోయింది. ఒకరి దిగితే మరొకరు గద్దెనెక్కుతారు. వారు తప్పులు చేస్తే వీరు సరిదిద్దుతామంటారు. ఈ దిద్దుబాటు చర్యలతోనే పుణ్య కాలమంతా గడచిపోయేట్లుగా ఉంది. ఇక్కడో చిత్రం కూడా చెప్పాలి. జగన్ గత ఎన్నికల ముందు తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్నారు. అదే చంద్రబాబు అయితే విపక్ష నేతగా మారి హైదరాబాద్ లోనే కాపురం ఉంటున్నారు. పాదయాత్రకు ముందు జగన్ కూడా కేరాఫ్ లోటస్ పాండ్ గా ఉంటే ఉండవల్లిలోని కరకట్ట పక్కన చంద్రబాబు నివాసం ఉండేవారు.ఇలా ఇద్దరు నేతలూ సూర్య చంద్రుల మాదిరిగా ఒకరు ఏపీలో ఉంటే మరొకరు కనిపించరని సెటైర్లు కూడా అప్పట్లో ఉన్నాయి. అయితే గత అయిదేళ్ళలో జగన్ ఎన్నోసార్లు ఏపీకి వచ్చేవారు. ప్రజా సమస్యల మీద ఆందోళనలు నిర్వహించేవారు. కానీ రాత్రికి మాత్రం హైదరాబాద్ కి వెళ్ళిపోయేవారు. దాంతో ఆయన్ని ప్రవాసాంధ్రుడు అని టీడీపీ నేతలు నిందించేవారు. మరి ఇపుడు అదే చంద్రబాబు పక్క రాష్ట్రంలో ఉంటూ చోద్యం చూస్తున్నారు. కరోనా వేళ కూడా ఆయన హైదరాబాద్ ని వీడడానికి ఇష్టపడడంలేదు. ఆయన ప్రతిపక్ష నాయకుడిగా విమర్శలు చేయడమే తన వంతు అన్నట్లుగా ఉన్నారని కామెంట్స్ అయితే పడుతున్నాయి.ఇక ముఖ్యమంత్రి జగన్ కి కష్ట జీవి అని మరో పేరు ఉంది. జగన్ రెక్కల కష్టమే ఈ అధికారం అని అంతా చెబుతారు. అదే జగన్ ముఖ్యమంత్రి అయ్యాక మాత్రం తాడేపల్లిలోని ఇంటికే పరిమితం అయ్యారని విపక్షాలు విమర్శలు చేస్తూంటాయి. జగన్ నిరంతరం సమీక్షలే తప్ప తన క్యాంప్ ఆఫీస్ నుంచి అడుగు తీసి బయట పెట్టరు అన్నది మాత్రం ప్రధాన ఆరోపణ. మొదటి విడత కరోనా టైమ్ లో అలాగే చేశారు. అయితే అప్పట్లో కేసులు ఇంతగా లేవు కాబట్టి ఓకే. కానీ ఇపుడు రెండవ విడతలో ఏకంగా రోజుకు పాతిక వేల దాటి వస్తున్నాయి. అలాగే మరణాలు కూడా దారుణంగా ఉన్నాయి. ఇంకో వైపు చూస్తే బ్లాక్ ఫంగస్ కేసులు పెరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో పని తీరు మీద ముఖ్యమంత్రి ఆకస్మిక టూర్లు వేస్తే బాగుంటుంది అన్న వారూ ఉన్నారు. కానీ ఆయన మాత్రం సమీక్షలే అంటున్నారు.ఏపీలో రాజకీయం లేదా. నేతాశ్రీలు లేరా అంటే గజానికొక నాయకుడు కనిపిస్తాడు. మరి వీరంతా ఏమయ్యారు అంటే అంతా ఆన్ లైన్ లోనే ఉంటారు. అధికార విపక్ష నేతలు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయకపోతే మిగిలిన పార్టీల నేతలు కూడా అదే తీరున ఉన్నారు. అయితే అంతా అలెర్ట్ గానే ఉంటున్నారు. ఏ చిన్న ప్రమాదం జరిగినా ఆన్ లైన్ లోనే ప్రకటనలతో తెగ జోరు చేస్తారు అన్న సెటైర్లు పడుతున్నాయి. టోటల్ గా ఏపీ పాలిటిక్స్ నేతల తీరు ఇలా ఉంది. మరి జనాలకు భరోసా ఇచ్చే నాధుడు ఉన్నారా అంటే జవాబు సులువే కానీ అది చాలా గుండె బరువు అయిన విషయం. అంతే ఏపీ జనాలు ప్రస్తుతానికి ఇలా సర్దుకుపోవాల్సిందే.

# పెద్దాపురంలో పట్టు రావడం లేదే

రాజమండ్రి, జూన్ 3, (న్యూస్ పల్స్)వచ్చే ఎన్నికల్లో విజయం దక్కించుకోవడం.. అనేది రెండు ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన విషయం తెలిసిందే. జగన్ ఐదేళ్లు ప్రతిపక్షంలో ఉ ండి.. ఇప్పుడే అధికారంలో ఉన్నాడు. మళ్లీ గెలిచేందుకు అనేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నాడు. ఇక వచ్చే ఎన్నికలే చంద్రబాబుకు చివరి ఎన్నికలు కావొచ్చు. ఇక వైసీపీ విషయానికి వస్తే ప్రతిజిల్లా.. ప్రతి నియోజకవర్గం.. కూడా ప్రతిష్టాత్మకవే. గతంలో టీడీపీకి కంచుకోటలుగా ఉన్న నియోజకవర్గాల్లోనూ గత ఎన్నికల్లో వైసీపీ పాగా వేసింది. అయితే వీటిని మరింత పదిలం చేసుకునేందుకు జగన్ ఎన్నో వ్యూహాలతో ఉన్నారు. ఇక టీడీపీ గెలిచిన నియోజకవర్గాల్లో మామూలు కాన్సంట్రేషన్ చేయడం లేదు. ఇలాంటి వాటిలో తూర్పుగోదావరి జిల్లా ఒకటి. అయితే.. ఇక్కడి పెద్దాపురం నియోజకవర్గంలో మాత్రం వైసీపీ విజయం దక్కించుకోలేక పోయింది. ఎన్నికలకు చివరి నిముషంలో మారిన సమీకరణల నేపథ్యంలో వైసీపీ నష్టపోయిందనే టాక్ ఉంది.ఇక, టీడీపీ నాయకుడు, మాజీ హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప.. 2014లో తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో ఇక్కడ విజయం సాధించారు. టీడీపీకి దశాబ్దాలుగా సేవలు అందించిన ఆయన తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో ఇక్కడే విజయం సాధించారు. 2019లో పార్టీ రాష్ట్రంలో చిత్తుగా ఓడినా పెద్దాపురంలో హోరా హోరీ పోరులో విజయం దక్కించుకున్నారు. అయితే.. 2014లో వచ్చిన మెజారిటీ 10 వేల ఓట్లయితే.. గత ఎన్ని కల్లో మాత్రం కేవలం 4 వేల ఓట్లకే పరిమితమయ్యారు. ఇక, వచ్చే ఎన్నికలకు సంబంధించి.. వైసీపీకి ఇక్కడ అభ్యర్థి లేకపోవడం గమనార్హం. గత ఎన్నికల్లో తోట వాణి గట్టిపోటీ ఇచ్చారు. చివరి నిముషంలో టికెట్ కన్ఫర్మ్ అయినప్పటికీ.. ఆమె గట్టి పోటీ ఇచ్చారు.అయితే.. ఓటమి తర్వాత.. వైసీపీకి అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్సీ లేదా రాజ్యసభ టికెట్ ఆశించినా.. జగన్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో.. పార్టీకి దూరంగా ఉంటున్నారు. బీజేపీ నేతలతో టచ్‌లోకి వెళ్లి? అధిష్టానాన్ని బెదిరించారన్న వార్తల

నేపథ్యంలో జగన్ తోట ఫ్యామిలీని పక్కన పెట్టేశారు. దీంతో జగన్ తోట ఫ్యామిలీని సైడ్ చేసేసి? ఎన్నికల ముందు వరకు అక్కడ పార్టీ బాధ్యతలు చూసినా ఎన్నారై దవులూరి దొరబాబుకే ఇన్‌చార్జ్ బాధ్యతలు కట్టబెట్టారు. అయితే ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మళ్లీ దొరబాబుకే సీటు వస్తుందా ? అన్న సందేహం వైసీపీ వాళ్లకే ఉంది.ఇటు రాజప్పకు సొంత పార్టీలోనే తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ఎన్నికలకు ముందే ఓ వర్గం బొడ్డు భాస్కరరావుకు సీటు ఇవ్వాలని పట్టుబట్టింది. ఎన్నికల్లో వైసీపీ గెలిచి.. ఇక్కడ రాజప్ప గెలిచినా కూడా ఈ వార్ కొనసాగుతూనే ఉంది. ఇక తాజాగా భాస్కరరావు మృతి చెందడంతో టీడీపీలో గ్రూపుల గోలకు శుభం కార్డు పడుతుందా ? లేదా ? అన్నదానికి కాలమే సమాధానం చెప్పాలి. ఏదేమైనా అటు వైసీపీ బలహీనతలను ఇక్కడ టీడీపీ క్యాష్ చేసుకోలేకపోతోంది. టీడీపీలో ఉన్న వీక్‌నెస్‌ను క్యాష్ చేసుకుని బలమైన నాయకత్వాన్ని వైసీపీ కూడా డ?వలప్ చేసుకోలేకపోతోంది. ఇది పెద్దాపురంలో రెండు పార్టీల పాట్లు .

# బెజవాడ ఎంపీపై గురి

విజయవాడ, జూన్ 3, (న్యూస్ పల్స్)ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చి అప్పుడే రెండేళ్లు దాటుతోంది. మరో రెండేళ్ల తర్వాత అప్పుడే ఎన్నికల వేడి స్టార్ట్ అయిపోతుంది. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లోనూ వైసీపీ తిరుగులేకుండా వార్ వన్‌సైడ్ చేసేస్తోంది. ప్రతిపక్ష పార్టీకి చెందిన కీలక నేతలు, ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లోనూ ఎక్కడికక్కడ జగన్ చెక్ పెట్టేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీకి బలమైన ఎమ్మెల్యేలు ఉన్న చోట కూడా ఆ పార్టీని డిఫెన్స్‌లో పడేస్తున్నారు. జగన్ ఎక్కడికక్కడ టీడీపీకి బలమైన నాయకులను దూరం చేయడమో లేదా కీలక నేతలను సెట్ చేయడం ద్వారా అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీకి ఎదురు లేకుండా చేస్తున్నారు. అయితే కీలకమైన కృష్ణా జిల్లాలోని బెజవాడ ఎంపీ సీటు విషయంలో మాత్రం సరైన నేతను సెట్ చేయలేకపోతున్నారు.గత ఎన్నికల్లో జిల్లాలో వైసీపీ మూడు చోట్లే ఓడింది. తూర్పులో గద్దె రామ్మోహన్, గన్నవరంలో వంశీ టీడీపీ నుంచి గెలవగా.. బెజవాడ ఎంపీగా కేశినేని నాని రెండోసారి విజయం సాధించారు. ఈ మూడు చోట్లలో గన్నవరం, విజయవాడ తూర్పులో టీడీపీకి చాలా సులువుగానే జగన్ చెక్ పెట్టేశారు. గన్నవరంలో వంశీ వైసీపీ చెంత చేరిపోయినట్టే. ఇక తూర్పులో టీడీపీలో ఉన్న యువనేత అవినాష్‌కు వైసీపీ కండువా కప్పేసి పార్టీ బాధ్యతలు ఇచ్చేశారు. ఈ రెండు చోట్లా టీడీపీ డీలా పడిపోయింది. జగన్ ఆపరేషన్ సక్సెస్ అయిపోయింది. ఇక జిల్లాలో మిగిలింది ఒక్క బెజవాడ ఎంపీ సీటు మాత్రమే. క్కడ కేశినేని స్ట్రాంగ్‌గానే ఉ న్నారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో రెండోసారి విజయం సాధించిన నానికి ప్రజల్లో కొద్దో గొప్పో సొంత ఇమేజ్ ఉన్న విషయాన్ని కొట్టిపడేయలేం. అయితే నాని ఇటీవల సొంత పార్టీ నేతలకే యాంటీ అయ్యారు. అటు పార్టీ అధిష్టానం సైతం నాని విషయంలో ఇప్పట్లో ఏం చేయలేక కక్కలేక మింగలేక అన్న చందంగా ఉంది.ఇదే సమయంలో విజయవాడలో వైసీపీ మరింత స్ట్రాంగ్ అయ్యింది. ఇటీవల కార్పోరేషన్ ఎన్నికల్లోనూ ఆ పార్టీ తిరుగులేని విజయం సాధించింది. ఇప్పుడు ఇక్కడ వచ్చే ఎన్నికల్లో ఎంపీ సీటు టార్గెట్‌గా బలమైన నేతను రంగంలోకి దించడమే జగన్ ముందున్న టార్గెట్ ? గత ఎన్నికల్లో చివరి క్షణంలో వైసీపీ తరపున పోటీ చేసిన పొట్లూరి వరప్రసాద్ (పివిపి) ఓటమి పాలయ్యారు.

ఓడిపోయాక పీవీపీ గుర్తొచ్చినప్పుడల్లా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండడం మినహా రాజకీయంగా యాక్టివ్‌గా ఉండడం లేదు. దీంతో పార్లమెంట్ స్థానంలో వైసీపీకి కొత్త నాయకుడు ఉంటే బాగుంటుందనే అభిప్రాయం ఆ పార్టీ శ్రేణుల్లో వస్తుంది.అది కూడా ఎన్నికలకు ముందు హడావిడిగా కాకుండా? ఇప్పుడే సరైన నేతను రంగంలోకి దించాలని అంటున్నారు. కేశినేని నాని ఇప్పటికే వరుసగా రెండు సార్లు గెలిచి బలంగా ఉన్నారు. ఏదేలా ఉన్నా ఆయన వ్యక్తిగత ఛరిష్మాను ఢీకొట్టే స్థాయిలో ఇక్కడ పార్లమెంటుకు సరైన నేతను ముందుగా రంగంలోకి దింపాల్సిన అవసరం ఉందని పార్టీ నేతలు అభిప్రాయ పడుతున్నాయి. అయితే జగన్ ఈ సారి ఇక్కడ సామాజిక సమీకరణల పరంగా ఎలా బ్యాలెన్స్ చేసుకుంటూ ఎవరిని రంగంలోకి దించుతారో ? చూడాలి.


# నెల్లూరులో వేమిరెడ్డి ఎంటర్

నెల్లూరు, జూన్ 3, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ బెంగంతా అక్కడే. ఆ జిల్లాను సెట్ చేయడం ఎవరి వల్లా కావడం లేదు. పేరుకు పెద్ద నేతలు. అందరికీ న్యాయం చేయాల్సిన అవసరం. కానీ ఉన్నది ఐదేళ్లే. ఎక్కువమందికి కేబినెట్ లో చోటు కల్పించే వీలు కూడా లేదు. దీంతో వారిని ఎలా సముదాయించాలన్నది జగన్ కు అర్థం కాకుండా ఉ ందంటున్నారు. ఇప్పటికే కొందరు ముఖ్యనేతలతో చర్చించేందుకు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రంగంలోకి దిగారు.నెల్లూరు జిల్లాలో వైసీపీ గత ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసింది. అన్ని నియోజకవర్గాల్లో జెండాను ఎగరేసింది. ఇక ఇక్కడ సీనియర్ నేతలకు కొదవలేదు. ఆనం రామనారాయణరెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ప్రతాప్ కుమార్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఇలా చెప్పుకుంటూ పోతే అందరూ సీనియర్ నేతలే. వీరిలో ఒక్క ఆనం రామనారాయణరెడ్డి తప్ప మిగిలిన వారంతా తొలి నుంచి జగన్ ను నమ్ముకున్నవారే.ప్రస్తుతం జగన్ కేబినెట్ లో అనిల్ కుమార్ యాదవ్, మేకపాటి గౌతమ్ రెడ్డిలు ఉన్నారు. వీరందరినీతొలగించినా ఎవరికి ఇవ్వాలన్న దానిపై జగన్ ఎటూ తేల్చుకోలే?కపోతున్నారట. అందరూ మంత్రిపదవులపై గంపెడాశలు పెట్టుకున్నారు. మరో ఆరు నెలల్లో తాము మంత్రి అయిపోతామని చెప్పేసుకుంటున్న వారు కూడా లేకపోలేదు. వీరిలో ఎవరికి మంత్రి పదవి దక్కకపోయినా అసంతృప్తి తలెత్తే అవకాశాలున్నాయి. సీనియర్ నేతలందరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారే. రెండు మంత్రి పదవులు ఆ వర్గానికే ఇచ్చే అవకాశం లేదు. ఒక్కరికే ఛాన్స్ ఉంటుంది.అందుకే జగన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని రంగంలోకి దించారంటున్నారు. వారి మనసులో ఏముందో తెలుసుకోవాలని, మంత్రి పదవి కాకుంటే మరే పదవి వారు కోరుకుంటున్నారో చెప్పాలని ఆరా తీసే బాధ్యతను జగన్ వేమిరెడ్డికి అప్పగించారంటున్నారు. దీంతో ఆయన విడివిడిగా అందరితో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకోనున్నారు. మొత్తం మీద మిగిలిన 12 జిల్లాల మాట ఎలాల ఉన్న నెల్లూరుకు వచ్చే సరికి జగన్ కు తలనొప్పులు తప్పవంటున్నారు.

# పదవి.... అలంకార ప్రాయమేనా

విజయవాడ, జూన్ 3, (న్యూస్ పల్స్)ఏపీలో ఉన్న 25 మంది ఎంపీలలో అధికార వైసీపీకి ఏకంగా 22 మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. 25 మందికి 25 మంది ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హోదా దానంతట అదే వస్తుందని జగన్ ఎన్నికలకు ముందే పదే పదే చెప్పారు. కట్ చేస్తే 22 మంది ఎంపీలను గెలిపించడంతో పాటు ఏకంగా 151 మంది ఎంపీలను కూడా గెలిపించిన ఏపీ ప్రజలు వైసీపీకి అప్రతిహత అధికారం కట్టబెట్టారు. ఏపీకి ప్రత్యేక హోదా అన్న ఊసే లేదు సరికదా ? కనీసం పోలవరం, ఏపీకి విభజన చట్టం ప్రకారం రావాల్సిన నిధులు, ఇతర అంశాల గురించి అటు పార్లమెంటులో ఒక్క మాట మాట్లాడే ఎంపీయే కనపడడం లేదు. ఈ కరోనా కష్టకాలంలో కనీసం ప్రజలకు అయినా ఏదైనా సేవ చేస్తున్నారా ? అంటే అదీ లేదు.ఈ రెండేళ్లలో వైసీపీ ఎంపీలు రాష్ట్రానికి చేసింది.. సాధించింది శూన్యం. ఇంకా చెప్పాలంటే ఈ 22 మంది ఎంపీలు కనీసం పార్లమెంటులో ఒకేసారి కనిపించిన సందర్భాలు కూడా తక్కువే. రఘురామ కృష్ణంరాజు రెబల్ అయిపోయారు. మిగిలిన వాళ్లలో నెల్లూరు, ఒంగోలు ఎంపీలు అసలు ప్రజాక్షేత్రంలో ఉన్నారా ? వారు వైసీపీ ఎంపీలేనా ? అని ప్రశ్నించుకుంటే రకరకాల సందేహాలు. వారిద్దరు వ్యాపారాల్లోనే ఎక్కువ బిజీబిజీగా ఉంటోన్న పరిస్థితి. ఇక పార్టీ తరపున గెలిచిన మహిళా ఎంపీల్లో మాధవి, సత్యవతి, అనూరాధ, వంగా గీత ఏం చేస్తున్నారో కూడా తెలియదు. తమకు ఎంపీ పదవి ఉంది చాలు అలంకారం అన్న చందంగా వీరు వ్యవహరిస్తున్నారు.మహిళా ఎంపీలుగా అనేకానేక సమస్యలపై వీరు పార్లమెంటులో తమ వాణి వినిపించి బలమైన ముద్ర వేసుకునే ఛాన్స్‌ను కూడా వారు సద్వినియోగం చేసుకోలేని పరిస్థితి. సీమ ఎంపీల్లో ఎవ్వరూ ప్రజల్లో ఉండే పరిస్థితి లేదు. అవినాష్ రెడ్డి, మిథున్ రెడ్డి స్థానిక రాజకీయాల్లో, ఇటు వ్యాపారాల్లో క్షణం తీరిక లేకుండా బిజీగా ఉండడం మినహా రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడింది లేదు. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో 42 మంది ఎంపీలు ఉంటే సగటు రాజకీయ పరిజ్ఞానం ఉన్న వాళ్లకు కూడా ఇతర ప్రాంతాల ఎంపీల ఫొటోలు చూస్తే పేరు చెప్పేవారు. కానీ ఇప్పుడు ఏపీలో చాలా మంది ఎంపీల ఫొటోలు చూసినా చెప్పలేని పరిస్థితి ఉ ందంటే వీరు.. ప్రజల్లో ఎంత మాత్రం ఉంటున్నారు ? ప్రజా సమస్యల కోసం ఎలా పోరాడుతున్నారో ? అర్థమవుతోందన్న విమర్శలు అయితే ఉ న్నాయి.విచిత్రం ఏంటంటే టీడీపీ నుంచి గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేలే కరోనా సెకండ్ వేవ్ ముందు వరకు పార్లమెంటులో కాస్తో కూస్తో హడావిడి చేస్తూ వచ్చారు. కేశినేని నాని, గల్లా జయదేవ్, అటు రామ్మోహన్ నాయుడు ముగ్గురూ ప్రత్యేక హోదాతో పాటు రాష్ట్ర హక్కుల కోసం ఉన్నంతలో పోరాటం చేశారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల ముందు నుంచి.. కరోనా సెకండ్ వేవ్ తర్వాత వీరు కూడా సైలెంట్ అయ్యి ప్రజల్లోకి రావడం మానేశారు. ఏదేమైనా వైసీపీకి 22 మంది లోక్‌సభ సభ్యులు, ఇంత మంది రాజ్యసభ సభ్యులు ఉండి కూడా 90 శాతం మంది ఎంపీల మొఖాలు జనాలకు తెలియని పరిస్థితి, వారిని చూసి రోజులకు రోజులు అయిపోయిన పరిస్థితి ఉండడం బాధాకరం.

# రఘురాముడి చుట్టూ రాజకీయాలు



ఏలూరు, జూన్ 3, (న్యూస్ పల్స్)స్తుతం ఏపీ రాజకీయాల్లో వైసీపీ రెబల్ ఎంపీ కనుమూరు రఘురామ కృష్ణంరాజు వ్యవహారం పెద్ద హాట్ టాపిక్‌గా మారింది. ప్రభుత్వంపై విమర్శలు చేసినందుకు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టారన్న కారణంతో ఆయన్ను ఏపీ సీఐడీ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. రఘురామ కృష్ణంరాజు రాజకీయ ప్రస్థానం చూసుకుంటే గతంలో కాంగ్రెస్‌లో ఉన్న ఆయన ఆ తర్వాత వయా వైసీపీ, బీజేపీ, టీడీపీ నుంచి తిరిగి చివరకు గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరిపోయారు.

వాస్తవానికి 2014 ఎన్నికల్లోనే ఆయన వైసీపీ ఎంపీగా పోటీ చేయాల్సి ఉ న్నా చివర్లో జగన్‌తో విబేధించి బయటకు వచ్చారు. ఇక గత ఎన్నికలకు ముందు వరకు కూడా రఘురామ కృష్ణంరాజు నరసాపురం టీడీపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. అయితే ఉన్నట్టుండి టీడీపీకి బైబై చెప్పేసి వైసీపీలోకి వచ్చి ఎంపీ అయ్యారుచంద్రబాబు కొన్ని కారణాల వల్ల రఘురామ కృష్ణంరాజుకు సీటు ఇచ్చే విషయంలో నాన్చడంతో అసహనంతోనే ఆయన వైసీపీలోకి వచ్చారని ఒక టాక్ ఉంది. అలా కాదు.. రాజు చేయించుకున్న సర్వేలో టీడీపీ ఓడిపోతుందని తేలడంతోనే ఆయన టీడీపీ టిక్కెట్ వదులుకుని వైసీపీలోకి వచ్చి ఎంపీ అయ్యారని కూడా అంటారు. ఏదేమైనా గత ఆరేడేళ్లుగా ఎంపీ అవ్వాలని కన్న కలలు నెరవేరాయి. అయితే ఎంపీ అయిన ఆరు నెలల నుంచే రఘురామ కృష్ణంరాజు వైసీపీకి క్రమక్రమంగా దూరం కావడం.. చివరకు జగన్ సైతం ఆయన్ను పార్టీ నుంచి వదిలించుకోవాలని ప్రయత్నించడం చకచకా జరిగిపోయాయి.కట్ చేస్తే వచ్చే ఎన్నికల్లో రఘురామ కృష్ణంరాజుకు చెక్ పెట్టేందుకు జగన్ ఇప్పటి నుంచే అనేక ఈక్వేషన్లను నరసాపురానికి పరిశీలిస్తున్నారు. వైసీపీ నుంచి రఘురామకు ఎలాగూ ఎంపీ టిక్కెట్ రాదు. అయినా రఘురామ కృష్ణంరాజుకు వచ్చే ఎన్నికల్లో అదే నరసాపురం నుంచి ఎంపీ సీటు వస్తుందన్న ప్రచారం జోరుగా జరుగుతోంది. అక్కడే ఉంది ట్విస్ట్. రఘుకు ఎంపీ టిక్కెట్ ఇచ్చేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు ఎలాగూ రెడీగానే ఉన్నారు. పైగా ఇప్పుడు ఆయనకు టీడీపీ కార్యకర్తలు, నేతలు, అధిష్టానం నుంచి మామూలు సపోర్ట్ లేదు. చంద్రబాబు నుంచి కింది స్థాయి కార్యకర్తల వరకు రఘుకు అన్యాయం జరిగిందని గొంతెత్తడంతో పాటు సోషల్ మీడియాలోనూ, అటు ఫ్లెక్సీల రూపంలోనూ తిరుగులేని మద్దతు అందిస్తున్నార

ు.ఇక రఘురామ కృష్ణంరాజుకు ఎలాగూ బీజేపీతో సంబంధాలు ఉన్నాయి. బీజేపీ ? జనసేన వాళ్లు అయినా రఘుకు ఎంపీ సీటు ఇవ్వడంలో ఎలాంటి డౌట్లు ఉండవు. అధికార పార్టీ ఎంపీగా ఉండి జగన్‌ను ఢీకొట్టిన ధీశాలి అని ఈ మూడు పార్టీల వాళ్లు ఆయన్ను కీర్తిస్తున్నారు. పైగా తెలంగాణ బీజేపీ నేతల నుంచి కూడా రఘురామ కృష్ణంరాజుకు ఫుల్లుగా సపోర్ట్ ఉ ంది. కేంద్రంలోని బీజేపీ పెద్దలతోనూ పాత పరిచయాలు ఎలాగూ ఉండనే ఉన్నాయి. ఈ క్రమంలోనే జగన్ ఆయన్ను పక్కన పెట్టినా, ఎంపీ సీటు ఇవ్వకపోయినా రఘురామ కృష్ణంరాజుకు ఎంపీ సీటు ఇచ్చేందుకు మూడు పార్టీలు రెడ్ కార్పెట్ వేసి రెడీగా ఉన్నాయన్న చర్చలే ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నాయి.

# మంత్రి పదవిపై మల్లాది ఆశలు

విజయవాడ, జూన్ 3, (న్యూస్ పల్స్)విజయవాడ రాజకీయాల్లో బ్రాహ్మణ సామాజిక వర్గం పాత్ర ఒకప్పుడు ఎక్కువగా ఉండేది. విజయవాడ మేయర్‌గా జంధ్యాల శంకర్.. రాజకీయంగా కాంగ్రెస్‌ను రెండు దశాబ్దాలపాటు అధికారంలో ఉంచారు. తర్వాత.. చెన్నుపాటి విద్య (బ్రాహ్మణ సామాజిక వర్గం).. వంటి వారు రాజకీయంగా విజయవాడలో రికార్డు సృష్టించారు. అయితే.. ఇదంతా కూడా 1980–90ల మధ్య కాలంలోనే. అయితే.. తర్వాత కాలంలో బ్రాహ్మణ సామాజిక వర్గం దూరమై.. కమ్మ సామాజిక వర్గం రాజకీయాల్లోకి ప్రముఖంగా వచ్చింది. అదే సమయంలో బీసీ సామాజిక వర్గం కూడా పుంజుకుంది. ఇక కాపుల ప్రాధినిత్యం కూడా రంగా హయాం నుంచి ఎక్కువుగానే ఉంటోంది. ఈ క్రమంలో 2004వ సంవత్సరంలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన మల్లాది విష్ణు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం.. తర్వాత 2009 ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి విజయం సాదించారు. అప్పట్లో ప్రస్తుత సీఎం జగన్ తండ్రి, దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత విధేయుడైన నేతగా విజయవాడలో మల్లాది విష్ణు పేరు తెచ్చుకున్నారు. ఐలాపురం వెంకయ్య (బీసీ నేత) తర్వాత.. ఆ ప్లేస్‌లో మల్లాది విష్ణు గుర్తింపు తెచ్చుకున్నారని.. కాంగ్రెస్‌లో అప్పట్లో చర్చసాగేది. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ప్రతిష్టాత్మకమైన వుడా చైర్మన్‌గా మల్లాది విష్ణు పనిచేశారు. ఈ క్రమంలోనే 2009లో అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే వంగవీటి రాధా ప్రజారాజ్యంలోకి వెళ్లిపోవడంతో మల్లాది విష్ణుకి ఊహించని విధంగా వైఎస్ సెంట్రల్ ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వగా ఆ ఎన్నికల్లో ఆయన హోరాహోరీ పోరులో రాధానే ఓడించారు. ఈ ఎన్నికల్లో మల్లాది విష్ణు గెలిచిన తర్వాత.. వైఎస్ కేబినెట్‌లో మంత్రి పదవిని ఆశించారు. నేరుగా పది రోజులు నిత్యం వైఎస్‌ను కలిసి తన అభ్యర్థనను కూడా వివరించారు. అయితే.. అప్పటి సమీకరణల నేపథ్యంలో ఇదే సామాజిక వర్గంలోని శ్రీధర్ బాబుకు అవకాశం ఇచ్చిన వైఎస్ తర్వాత చూద్దామని మాత్రం హామీ ఇచ్చారు. అయితే.. వైఎస్ అకాల మరణంతో మల్లాది విష్ణు కోరిక నెరవేరలేదు. ఆ తర్వాత కిరణ్‌కుమార్ రెడ్డి సీఎం అయ్యాక విప్ పదవిని ఇదే సామాజిక వర్గానికి చెందిన దివంగత ద్రోణంరాజు శ్రీనివాస్‌కు ఇచ్చారు. అలా మల్లాది విష్ణు కోరిక అప్పట్లో నెరవేరలేదు. కట్ చేస్తే.. ఇప్పుడు.. వైఎస్ తనయుడు జగన్ నేతృత్వంలోని వైసీపీలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న మల్లాది విష్ణు మనసు మాత్రం మంత్రి పీఠంపైనే ఉంది. తనకు ఉన్న పరిచయాలతో సీఎం జగన్‌కు తన మనసులోని కోరికను వెల్లడించారని.. 'అప్పట్లో నాన్నగారు ఇస్తానన్న' విషయాన్ని కూడా జగన్‌కు చెప్పారని ప్రచారం జరుగుతోంది. మరో ఆరు మాసాల్లో మంత్రి వర్గ విస్తరణ ఉన్న నేపథ్యంలో మరి అప్పట్లో వైఎస్ వాయిదా వేసిన మల్లాది విష్ణు కోరికను జగన్ తీరుస్తారో లేదో చూడాలి.

# సోమవారం నుంచి కరోనా మందు

నెల్లూరు, జూన్ 3, (న్యూస్ పల్స్)కృష్ణపట్నం ఆనందయ్య మందు.. కరోనా వేళ దేశవ్యాప్తంగా సంచలనం రేపిన సంగతి తెలిసిందే. మందు పంపిణీకి ఆనందయ్య కసరత్తు ప్రారంభించారు. మరో రెండు మూడు రోజుల్లోనే కృష్ణపట్నం ఆనందయ్య మందు అందుబాటులోకి రానుంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కరోనా మందు పంపిణీకి ఆనందయ్య కసరత్తు ప్రారంభించారు. అయితే మందు తయారీ కేంద్రాన్ని మరో చోటుకి తరలించారు. కృష్ణపట్నం పోర్టులోని సీవీఆర్ సెక్యూరిటీ అకాడమిలో ఇకపై ఆనందయ్య మందు తయారీ కానుంది. కృష్ణపట్నంలో మందు తయారీ చేస్తే భారీగా ప్రజలు తరలి వచ్చే అవకాశం ఉందని, దాంతో సమస్యలు రావొచ్చని మందు తయారీ ప్రాంతాన్ని మార్చారు. ఆనందయ్యతో చర్చించిన అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఆనందయ్య మందు తయారీకి కావాల్సిన ముడి సరుకులు, వంట సామాగ్రిని పోర్టు ప్రాంతానికి తరలించారు. మరోవైపు ఆన్ లైన్ లోనూ మందు పంపిణీకి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే బ్లూడార్ట్ కొరియర్ సంస్థతో మాట్లాడారు. 50శాతం రాయితీతో సర్వీస్ ఇస్తామని బ్లూడార్ట్ సంస్థ చెప్పినట్టు తెలుస్తోంది. కొవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఒకేచోట కాకుండా మూడు నాలుగు కేంద్రాల ద్వారా మందు పంపిణీ చేయాలని చూస్తున్నారు. కంట్లో వేసే మందుకి తప్పిస్తే ఆనందయ్య తయారు చేసిన ఇతర మందుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. కంట్లో వేసే మందుకి తప్ప మిగతావాటికి అనుమతి లభించింది. కేంద్ర ఆయుష్ విభాగం నివేదిక ప్రకారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కంట్లో వేసే మందుపై ఇంకా నివేదిక రాలేదు. అందుకు మరో మూడు వారాలు పట్టే చాన్సుంది. ఆనందయ్య ఇతర మందుల్లో హానికర పదార్థాలు లేవని నివేదికలు తేల్చాయి. అదే సమయంలో ఆనందయ్య మందుతో కరోనా తగ్గుతుందని నిర్ధారణ కాలేదని వెల్లడించారు. డాక్టర్లు ఇచ్చిన మందులతో పాటు ఆనందయ్య మందులు వాడాలని ప్రభుత్వం సూచించింది. మందు తయారీ సమయంలో భద్రత తదితర విషయాల్లో సహకరించాలని జిల్లా కలెక్టర్‌కు ఆనందయ్య విజ్ఞప్తి చేశారు. తయారీకి కావలసిన మూలికలు ఔషధాలు సమకూర్చుకునే విషయంలో ప్రభుత్వ యంత్రాంగం సహకరించాలని కోరారు. అవసరమైతే గిరిజన కార్పొరేషన్ సొసైటీ నుంచి తేనే సప్లయ్ చేస్తామని కలెక్టర్ చక్రధర బాబు తెలిపారు. ఇప్రత్రిశ్రీటవజీశ్రీ.తిని పేరుతో ఆనందయ్య మందుకు సంబంధించిన వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. వెబ్‌సైట్‌లో కస్టమర్ దరఖాస్తు చేసుకుంటే కొరియర్ ద్వారా మందు పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు ఆనందయ్య బృందం తెలిపింది. సోమవారం నుండి ఆనందయ్య మందు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఆనందయ్య పేరుతో కలెక్షన్స్

నెల్లూరు ఆనందయ్య సంప్రదాయ మందుకు ఉన్న క్రేజ్ తో చాల మంది దాతలు ఆనందయ్య కు సహకరించేందుకు ముందుకు వస్తున్నారు. దీన్ని క్యాష్ చేసుకోనేందుకు కొందరు దళారులు ఆనందయ్య కు అంత మేమే అంటు దాతల నుండి విరాళాలు సేకరిస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే కోట్ల రూపాయల డబ్బు విరాళాల రూపంలో వచ్చిందని పుకారులు షికారులు చేస్తున్నాయి. దీనితో ఇదేదో చెడ్డపేరు తెచ్చేలా ఉందని ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి అలర్ట్ అయ్యారు. ఆనందయ్య ఆయుర్వేద మందుకు దళారులుగా వ్యవహరించి, సొమ్ము చేసుకోవాలని ఆలోచన చేస్తే, ఎంతటివారికైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆనందయ్య ఆయుర్వేద మందు తయారీ, పంపిణీ విషయంలో పూర్తి నిర్ణయాధికారం ఆనందయ్యదే తప్ప, ప్రభుత్వానికి గానీ, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీకి గానీ ఎటువంటి సంబంధం లేదని తెల్చి చెప్పారు. వస్తు రూపంలో ఇవ్వడం కానీ, ఆర్థిక సహాయం అందించాలన్న వారు గానీ వారు నేరుగా ఆనందయ్యకు తప్ప, మధ్యలో మరెవ్వరికీ, ఎంతటివారినైనా నమ్మి ఇవ్వవద్దని సూచించారు కాకాణి..

# కలగానే... అమాత్య...

విశాఖపట్టణం, జూన్ 3, (న్యూస్ పల్స్)ఎంత సమర్థత ఉన్నా, మరెంత ప్రతిభా పాటవాలు ఉన్నా కూడా ఆవగింజంత అదృష్టం కూడా ఉండాలి. అది లేని నాడు మొత్తం నిష్ప్రయోజనమే అవుతుంది. విశాఖ జిల్లాకు చెందిన ముగ్గురు సీనియర్ నాయకులు ఆ విధంగా మంత్రి పదవి కోసం జీవితలమంతా పరితపించి చివరికి తనువులు విడిచారు కానీ కోరికను ఈడేర్చుకోలేకపోయారు. వారంతా ఒకే గూటి పక్షులు. ఒకానొక సమయంలో ఒకే పార్టీలో కీలకంగా వ్యవహరించిన వారు. వారే దివంతరులైన ద్రోణంరాజు సత్యనారాయణ, శ్రీనివాస్, సబ్బం హరి. ఉత్తరాంధ్ర కాంగ్రెస్ కి పెద్దాయనగా చెప్పుకునే ద్రోణంరాజు సత్యనారాయణకు అన్నీ అర చేతిలోనే ఉన్నాయి. ఆయనే చాలా మందిని మంత్రులుగా చేశారు. అనేక మంది శిష్యులను అమాత్య కుర్చీలో చూసి ఆనందించారు. తాను మాత్రం ఆ కుర్చీ ఎక్కడానికి ఎపుడు తాపత్రయపడినా ఏదో ఒక అడ్డంకి ఎదురవుతూ వచ్చింది. రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా. ఒకసారి లోక్ సభ సభ్యుడిగా ద్రోణం రాజు పనిచేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఆయన ఉన్న టైమ్ లో పీవీ నరసింహారావు ప్రధాని. ఆయనతో ద్రోణంరాజుకు ఎంతో చనువు. కేంద్ర క్యాబినేట్ విస్తరణ ఎపుడు జరిగినా ఆయనకు బెర్త్ ఖాయమని అంతా అనుకునేవారు. కానీ చివరికి వచ్చేసరికి రాజకీయ సామాజిక సమీకర్ణలు ఎవరో అడ్డుపడి ద్రోణంరాజు మంత్రి కాలేకపోయారు. ఇక రాష్ట్ర మంత్రి పదవి కూడా ఆయన్ని అలాగే ఊరించి వెనక్కిపోయింది. రెండు సార్లు ఆయన ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆ రెండు సార్లూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఆయన మంత్రి కాలేకపోయారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నా కూడా 2004లో ద్రోణంరాజుకు మంత్రి పదవి తృటిలో తప్పిపోయింది. ఆ మరుసటి ఏడాది ఆయన ఈ లోకాన్నే వీడారు. ద్రోణంరాజు సత్యనారాయణ కుమారుడు ద్రోణంరాజు శ్రీనివాస్ విషయానికి వస్తే అలాగే జరిగింది. 2009లో రెండవసారి వైఎస్సార్ అధికారంలోకి వచ్చినపుడు తమ మొత్తం టెర్మ్ లో ఏదో సమయంలో మంత్రిని చేయాలనుకున్నారు. కానీ ఆయన వెంటనే పోవడంతో శ్రీనివాస్ ఆశ ఆవిరి అయింది. ఆ తరువాత రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిలకు ద్రోణంరాజు ఫ్యామిలీతో మంచి రిలేషన్లు ఉన్నా కూడా మంత్రి పదవిని మాత్రం ఇవ్వలేకపోయారు. ఇక 2019 ఎన్నికల వేళ వైసీపీలో శ్రీనివాస్ చేరారు. జగన్ ముఖ్యమంత్రి కూడా అయ్యారు, కానీ ఆయన స్వల్ప తేడాతో గత ఎన్నికల్లో ఓటమి పాలు కావడంతో మంత్రి పదవి చాన్స్ అలా వెనక్కిపోయింది. ఇక గత ఏడాది ఆయన కరోనాతో మృతి చెందారు. కాంగ్రెస్ లోనే దాదాపు మొత్తం రాజకీయ జీవితాన్ని గడిపిన సబ్బం హరి ఎమ్మెల్యేగా పోటీ చేసిన రెండు సార్లూ ఓడిపోయారు. ఆయన 2024 ఎన్నికల్లో కచ్చితంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది, తాను ఎమ్మెల్యే అయితే మంత్రి కావచ్చు అనుకున్నారు. దాని కోసం ఆయన విశాఖ ఉత్తర నియోజకవర్గాన్ని కూడా రెడీ చేసుకుని ఉంచుకున్నారు. కానీ ఇంతలోనే కరోనా మహమ్మారి బారిన పడి ఆయన మరణించారు. మొత్తానికి చూస్తే ద్రోణంరాజు సత్యనారాయణ, శ్రీనివాస్, సబ్బం మరి అన్నీ ఉండి కూడా అదృష్టం రివర్స్ గేర్ వేయడంతో అమాత్యులు కాలేకపోయారు అంటున్నారు.

# సబ్సిడి విత్తనాలకు దూరం

అనంతపురం, జూన్ 3, (న్యూస్ పల్స్)ఖరీఫ్‌లో రైతులకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధం చేసిన సబ్సిడీ వేరుశనగ విత్తనాల పట్ల రైతుల్లో అనాసక్తి వ్యక్తం అవుతోంది. నలభై శాతం రాయితీ ఇచ్చాక కూడా రైతులు నికరంగా తమ జేబుల్లో నుండి పెట్టుకోవాల్సిన సొమ్ము కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)తో సమానంగా ఉండటం, నాణ్యత లేమి, తమ పంటను తమకే విత్తనాలుగా ఇవ్వడం, ఒక్కో రైతుకు గరిష్టంగా నాలుగు బదులు మూడు మూటల కాయలే ఇవ్వడం, కోవిడ్ సెకెండ్ వేవ్ ఉధృతి, ఇత్యాది కారణాల వల్ల సబ్సిడీ విత్తనాలపై ఆసక్తి చూపించట్లేదు. సీజన్ సమీపిస్తున్నప్పటికీ సిద్ధం చేసిన విత్తనాల అమ్మకాల్లో మందగమనంపై సర్కారు ఆరా తీస్తోంది. ఇప్పటికే రైతులు విత్తనాలు తీసుకోవట్లేదంటూ కలెక్టర్ల నుండి ప్రభుత్వానికి అభిప్రాయాలు, నివేదికలు అందినట్లు తెలిసింది. రెడీ చేసిన సీడ్ పంపిణీ ప్రారంభించి 12 రోజులైనా సగం కూడా రైతులు తీసుకోకపోవడంపై వ్యవసాయశాఖ, ఎపి సీడ్స్‌లో ఆందోళన అధికమైంది. వ్యవసాయ పరిస్థితులపై ఎప్పటికప్పుడు అంచనాలు వేసేందుకు రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బికె), మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సర్కారు నెలకొల్పిన వ్యవసాయ సలహా సంఘాల్లో సబ్సిడీ విత్తనాలపై అధ్యయనం చేయాలని నిర్ణయించారు. తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలని యోచిస్తున్నారు. వేరుశనగను రాయలసీమ జిల్లాల్లోనే రైతులు సాగు చేస్తారు. అనంతపురంలోనే 80 శాతం సాగవుతుంది. మొత్తమ్మీద 4.5 లక్షల క్వింటాళ్ల పంపిణీకి ప్రణాళిక వేశారు. ఒక్క అనంతపురంలో 3 లక్షల క్వింటాళ్ల పంపిణీ టార్గెట్. దాదాపు 2.90 లక్షల క్వింటాళ్లు సేకరించగలిగారు. ఈ నెల 17న ఆర్‌బికెల ద్వారా సీడ్ పంపిణీని మొదలు పెట్టారు. అంతకు వారం ముందు నుండి రైతుల పేర్ల నమోదు ప్రారంభించారు. కాగా ఇప్పటికి 1.50 లక్షల క్వింటాళ్లకే రైతులు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. వాటిలో 1.20 లక్షల క్వింటాళ్లకు నాన్–సబ్సిడీ అమౌంట్ చెల్లించారు. అమౌంట్ చెల్లించిన దాంట్లో లక్ష క్వింటాళ్లే రైతులకు చేరాయి. రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారిలో 30 వేల క్వింటాళ్లకు నాన్–సబ్సిడీ అమౌంట్‌ను చెల్లించనందున నిబంధనల ప్రకారం విత్తనం ఇవ్వలేదు. వాళ్లు తమ వాటా డబ్బు కడతారో లేదో తెలీదు. విత్తనాల పంపిణీకి ఇంకా రెండు వారాల గడువు ఉన్నప్పటికీ పరిస్థితులను బేరీజు వేసుకున్నాక మహా అయితే మరో 50 వేల క్వింటాళ్లు సేల్ కావడం గగనమని జిల్లా అధికారులు అంచనా వేశారు. రెడీ చేసిన సీడ్‌లో కనీసం లక్ష క్వింటాళ్ల వరకు సేల్ అయ్యే పరిస్థితి లేదని ప్రభుత్వానికి సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. మిగతా జిల్లాల్లోనూ పరిస్థితి ఇదే. అనంతపురం, ఇతర వేరుశనగ పండే జిల్లాల్లో రైతులు ఆ పంట నుండి వేరే పంటలకు మళ్లుతున్నారని (క్రాప్ డైవర్శిటీ) సాకు వెతికారు. అందుకే విత్తనాలను రైతులు తీసుకోవట్లేదని నివేదికలు తయారు చేస్తున్నారు. వ్యవసాయ సలహా మండళ్లలో తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించారు. అనంతపురం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ పెట్టి అధికారులకు సూచించారని తెలిసింది. మిగతా జిల్లాలూ అదే బాట పడుతున్నాయంటున్నారు.

# మూడు ఆసుపత్రులకు జరిమానాలు


కర్నూలు కర్నూలు జిల్లాలో మూడు ప్రైవేట్ ఆస్పత్రుల పై జిల్లా కలెక్టర్ కొరడా ఝుళిపించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కన్నా కోవిడ్ పేషెంట్ల దగ్గర అధిక ఫీజులు వసూళ్లు, రెమి డెసివిర్ ఇంజక్షన్ దుర్వినియోగంపై కర్నూలు నగరంలోని గాయత్రి హాస్పిటల్ కు 10 లక్షల రూపాయలు ఫైన్ విధించినట్లు జిల్లా కలెక్టర్ జి. వీరపాండియన్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా కర్నూల్ నగరంలోని కే ఎస్ కేర్ హాస్పిటల్ నాన్ కోవిడ్ హాస్పిటల్ అయినప్పటికీ కోవిడ్ పేషెంట్లకు ట్రీట్మెంట్ ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటాన్ని సీరియస్ గా తీసుకుని ఆ హాస్పిటల్ కు 20 లక్షల ఫైన్ విధించామన్నారు. అలాగే నగరంలోని మరో అస్పత్రి అయిన వనమాలి హాస్పిటల్ లో కూడా రేమిడిసివిర్ ఇంజెక్షన్ దుర్వినియోగం, అనుమతి లేకున్నా కోవిడ్ పేషెంట్ల కు ట్రీట్మెంట్ చేయడం వల్ల ఆ హాస్పిటల్ కు కూడా 10 లక్షల రూపాయలు జరిమానా విధించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు హాస్పిటల్ యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, వారం లోపు విధించిన ఫైన్ మొత్తాన్ని చెల్లించాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు..కోవిడ్ హాస్పిటల్ లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కన్నా కోవిడ్ పేషెంట్ల దగ్గర నుంచి అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి వీరపాండియన్ హెచ్చరించారు. అనవసరంగా రెమిడీసివర్ ఇంజక్షన్ దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే అనుమతి లేకుండా అనధికారికంగా కోవిడ్ ఆసుపత్రులు నిర్వహిస్తే, డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో కమలానికి దూరం... దూరం

విజయవాడ, జూన్ 3, (న్యూస్ పల్స్)1996లో వాజ్ పేయ్ కేవలం 13 రోజులు మాత్రమే దేశానికి ప్రధానిగా ఉన్నారు. ఆయనకు మద్దతు ఇచ్చేందుకు ఏ ఒక్క పార్టీ ముందుకు రాలేదు. ఆనాడు వాజ్ పేయ్ ఆవేదనతో కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో అంటరాని తనం ఉండరాదు అని రెండున్నర దశాబ్దాల క్రితం నాటి బీజేపీ వరిష్ట నేత అటల్ బిహారీ వాజ్ పేయ్ పిలుపు ఇచ్చారు. వాజ్ పేయ్ వంటి నేత నోట అలాంటి పిలుపు రావడంతో ఆ తరువాత భారత దేశాన సమీకరణలు మారిపోయి బీజేపీతో పొత్తులకు చాలా పార్టీలు ముందుకు వచ్చాయి. దానికి వాజ్ పేయ్ రాజకీయ వ్యక్తిత్వం, నిజాయతీ, విలువలకు కట్టుబడే మనస్తత్వం ప్రధాన కారణం. అది ఫ్లాష్ బ్యాక్ అయితే ఇపుడు నరేంద్ర మోడీ, అమిత్ షాల సారధ్యంలోని బీజేపీ అచ్చమైన తేడా గల పార్టీగానే చెప్పాలి. బీజేపీ మీద క్రమంగా జనాలకు మోజు వీడుతోంది. తాజాగా జరిగిన అయిదు రాష్ట్రాల ఎన్నికలు ఒక పెద్ద ఉదాహరణ. ఇక సౌత్ లో బీజేపీ సమీప భవిష్యత్తులో ప్రవేశించలేదు అన్నది కూ పూర్తిగా రూఢీ అయిపోయింది. ఈ పరిస్థితుల్లో బీజేపీకి మళ్ళీ పాతికేళ్ల క్రితం నాటి చేదు అనుభవాలు ఎదురవుతాయా అన్నదే చర్చగా ఉంది. వచ్చే ఎన్నికల్లో బీజేపీతో జట్టు కట్టడానికి తెలుగు రాష్ట్రాలో బహుశా ఏ పార్టీ కూడా ముందుకు రాదు అన్న విశ్లేషణలు ఉన్నాయి. ప్రస్తుతానికి ఎవరూ నోరు విప్పి ఆ మాట బయటకు చెప్పకపోయినా 2024 ఎన్నికలకు ఆరు నెలల ముందు మాత్రం బీజేపీ మీద పెద్ద ఎత్తున విరుచుకుపడేందుకు ఏపీ రాజకీయం సిద్ధంగా ఉంది అన్న వార్తలు అయితే వస్తున్నాయి. ఇక తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికల తరువాత వైసీపీ పెద్దల మైండ్ సెట్ కూడా మారిపోయింది. బీజేపీ నేతలు ఆ ఎన్నికల ప్రచారం వేళ అన్న మాటలు, నేరుగా జగన్ ని టార్గెట్ చేసుకుని వ్యక్తిగత నిందారోపణలు చేయడం వంటివి చూసిన వైసీపీ పెద్దలు బీజేపీ తో రాం రాం అనేస్తారు అంటున్నారు. ఇప్పటికైతే బాహాటంగా ఎలాంటి స్నేహం లేకపోయినా లోపాయికారిగా మద్దతు ఉంది. ఇక మమత, స్టాలిన్ ఆయా రాష్ట్రాల్లో గెలవడంతో కొత్త ధైర్యం కూడా వైసీపీకి వచ్చింది అంటున్నారు. బీజేపీ ని నెత్తిన పెట్టుకుని మోయడం వల్ల జనాల్లో చులకన కావడం తప్ప ఒరిగేది ఏదీ లేదని కూడా ఫ్యాన్ పార్టీ నేతలకు పూర్తిగా అర్ధమైంది అంటున్నారు. ఇదే నిర్ణయంతో టీడీపీ జనసేన కూడా ఉన్నాయని టాక్. జనసేనకు అయితే బీజేపీ మీద పీకల దాకా కోపం ఉంది. తెలుగు రాష్ట్రాలలో తమ పొత్తుని చులకన చేశారని, అతికి పోయి తమను పలుచన చేసి బీజేపీ కూడా ఏపీలో చతికిలపడిందని అంటున్నారు. ఇక మీదట బీజేపీతో కలసి వెళ్ళడం కష్టమే అని ఆ పార్టీలో వినిపిస్తున్న మాట. అలాగే చంద్రబాబు కూడా తిరుపతి లో బీజేపీ పెర్ఫార్మెన్స్ చూశారు, అయిదు రాష్ట్రాల ఎన్నికల తరువాత మోడీ ఇమేజ్ డ్యామేజ్ కావడమూ చూశారు. దాంతో ఆయన బీజేపీని పక్కన పెట్టి ముందుకు పోవాలనుకుంటున్నారు. అయితే ఒంటరిగా కాదు, ఏపీలో జనసేన, వామపక్షాలతో పొత్తు పెట్టుకుని ముందుకు సాగలన్నది బాబు ఆలోచనట. వీలైతే కాంగ్రెస్ ని కూడా కలుపులు మహా కూటమిని తయారు చేయాలన్న ప్రతిపాదన కూడా ఉందిట. కాంగ్రెస్ కూడితే మళ్ళీ ప్రత్యేక హోదా వంటి వాటి మీద ఏపీ జనాలకు హామీ ఇచ్చి తమ వైపు తిప్పుకోవచ్చు అన్నదే బాబు మాస్టర్ ప్లాన్. మొత్తానికి చూస్తే ఏపీ రాజకీయాల వరకూ బీజేపీ అంటరాని పార్టీగా ఉందనే అంటున్నారు.

# ఈ సారి వానలు ఎక్కువే

న్యూఢిల్లీ, జూన్ 3, (న్యూస్ పల్స్) రైతన్నలు, జనాలకు వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. దేశమంతటా మామూలు నుంచి సాధారణం కన్నా ఎక్కువ వర్షాలు పడతాయని ప్రకటించింది. నైరుతి రుతుపవనాలు కేరళను తాకుతాయని చెప్పారు. 1961?2010 మధ్య నిర్ణయించిన వర్షపాతం ఎక్కువ కాలపు సగటు 88 సెంటీమీటర్ల కన్నా ఎక్కువ వానలు పడతాయని, వర్షపాతం 101 శాతం నమోదవుతుందని ఆయన తెలిపారు. వాయవ్య, మధ్య, దక్షిణ ఇండియాల్లో మామూలు నుంచి మామూలు కన్నా ఎక్కువ వానలు కురుస్తాయని మృత్యుంజయ మహాపాత్ర వెల్లడించారు. వాయువ్య ఇండియాలో 92 నుంచి 108 శాతం, సెంట్రల్? ఇండియాలో 94 నుంచి 106 శాతం, సౌతిండియాలో 93 నుంచి 107 శాతం మేర వానలు పడతాయని చెప్పారు. అదే ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రం మామూలు కన్నా తక్కువ వర్షపాతం నమోదవుతుందని, 95 శాతం కన్నా తక్కువ వానలు పడతాయని వెల్లడించారు. బీహార్?, వెస్ట్?బెంగాల్?, అస్సాం, మేఘాలయ, జమ్మూ కాశ్మీర్?, లడఖ్?, హిమాచల్?ప్రదేశ్?తో పాటు తమిళనాడు, కేరళ, దక్షిణ మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో మామూలు కన్నా తక్కువ వర్షాలు కురుస్తాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం పసిఫిక్? మహా సంద్రంలో ఎల్?నినో పరిస్థితులు స్థిరంగా ఉన్నాయని ఐఎండీ డైరెక్టర్? జనరల్? అన్నారు. హిందూ మహాసముద్రంలోనూ అక్టోబర్? వరకు వానలకు అనుకూల పరిస్థితులున్నాయని వివరించారు. కాగా, ఈసారి తొలిసారిగా వానాకాలం



అంచనాల్లో గుజరాత్? నుంచి ఒడిశా మధ్య ఉన్న మాన్?సూన్? కోర్? జోన్?పై ప్రత్యేక ఫోర్?కాస్ట్?ను వెల్లడించారు. ఆ ప్రాంతంలో 106 శాతానికి పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు 96 నుంచి 104 శాతం వర్షాలు కురుస్తాయన్నారు. రాష్ట్రంలో సగటున 93 నుంచి 107 శాతం వర్షాలు కురిసే అవకాశముందన్నారు. దేశంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా సమతుల వర్షపాతం నమోదవుతుందని వెల్లడించారు. కొన్నిచోట్ల సాధారణ, మరికొన్ని చోట్ల అంతకన్నా ఎక్కువగా వర్షాలు కురుస్తాయని చెప్పారు.

# తరిమెల ఇసుక రీచ్ రద్దు చేయాలి

అనంతపురం అనంతపురం జిల్లా సింగనమల మండ లం తరిమేల ఇసుక రీచ్ అక్రమాల పరిశీలనకు వెళుతున్న రాయలసీమ సబ్ కమిటీ కన్వీనర్ ఓబులును అరెస్ట్ చేసి త్రీ టౌన్ పోలీస్ స్టేషనకు పోలీసు లు తరలించారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ ను పదిమంది రైతులను శింగనమల పోలీస్ స్టేషన్ అరెస్ట్ చేశారు. సింగనమల మండలంలోని పెన్నా పరివాహక ప్రాంతాలైన ఇల్లూరు, కల్లుమడి, తరిమెల, నిదనవాడ, రాచేపల్లి గ్రామాలలో ప్రభుత్వం అక్రమంగా ఇసుక రీచ్ ను ఏర్పాటు చేసింది. ఇసుకను తరలింపు ద్వారా వేలాదిమంది రైతుల పండ్ల తోటలు ,అహరపంటలు రైతులు కోల్పోతారు . రైతులు జీవనాధారం కోల్పోతారు. ఈ విషయం పై జిల్లా అధికారులకు రైతులు ఎన్నో విజ్ఞప్తులు చేశారు. దీని కి ప్రత్యామ్నాయంగా చాగల్లు రిజర్వాయర్ నుంచి పది కిలోమీటర్లు ఇసుక ఉన్నదని దానిని తరలించి ఇసుక కొరత లేకుండా ఉంటుందని తెలిపిన పట్టించుకోలేదు. తరిమెల గ్రామం లో అధికార పార్టీ రెండు గ్రూపుల మధ్య ఉన్న తగాదా వలన రైతులు బలి అవుతున్నారని అన్నారు. ప్రభుత్వం తరిమెల ఇసుక రీచ్ లో ఇసుక తోడడం అపి ప్రత్యామ్నయంగా ఉన్న వనరుల మీద దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. తరిమెల గ్రామంలో మైనింగ్ అధికారుల పరిమితికి మించి పెన్నా నది లోని ఇసుక తవ్వుతు న్నారు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాత్రిపూట కూడా లారీలలో ఇసుక తోలుతున్నారు. ఈ విషయంపై రైతులతో సమావేశమైన అవ్వాలని నాగరాజు రైతు సంగం జిల్లా అధ్యక్షులు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రైతులతో సమావేశానికి సిద్ధమవుతుంటే పొద్దున్నే సింగనమల, గార్లదిన్నె పోలీసు ఎస్సై అధికారులు వచ్చి అక్రమంగా అరెస్టు చేశారు. మహిళలు అని చూడకుండా మహిళా కానిస్టేబుల్ లేకుండా అరెస్టు చేసి పోలీసు వాహనంలో సింగనమల పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ అక్రమ అరెస్టుల తో ఉద్యమాలను ఆపలేరనీ తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఇంటి సామాగ్రి పంపిణీ

సామర్లకోట తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో పెన్షన్ లైన్ వీధిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశులైన బాధిత కుటుంబాలకు రాష్ట్ర రెల్లి సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు బీరువాలు. మంచాలు. బియ్యం డబ్బాలు. ఫ్యాన్లు.కుక్కర్లు. కుర్చీలు. దుప్పట్లు. 25 కేజీల బియ్యం బస్తాలు.కిరాణా సామాన్లు. వంటసామాన్లు. వంద రకాల చీరలు. 50 ప్యాంటు షర్ట్స్. అలాగే 5 మంది రెల్లి కులస్తులకు ఒక్కొక్క కుటుంబానికి ఐదు వేల రూపాయల చొప్పున మరో వేరే కులానికి సంబంధించిన కుటుంబానికి ఎనిమిది వేల రూపాయలుచెప్పిన అందించారు. రాష్ట్ర రెల్లి సంఘ అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూ మా పిలుపు మేరకు వచ్చి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర నలుమూలల నుంచి రేల్లీ యువ సేన టీమ్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వం కూడా ఆ కుటుంబం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రేల్లి సంఘ అధ్యక్షులు ముత్యాల ఈశ్వరి. సెక్రటరీ జ. కె రాజు. ట్రెజరర్ నీలపు రామ్ ప్రసాద్. సభ్యులు బంగారు రాము. అలాగే భీమవరం నుండి అడపా బాలాజీ. ధనాసాల చిన్న పెద్దిరాజు. బంగారు యేసేబు. అలాగే అక్షయ పౌండేషన్ నాయకులు వేరేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పుత్తూరులో కరోనా కట్టడికి ఆయుర్వేద మందు తయారీ

చిత్తూరు( విభారె) కరోనా బాధితులకు ఆయుర్వేద మందుతో కట్టడి చేయవచ్చని, బొజ్జనత్తం ఆణిముత్యం, పారంపర్య వైద్య మహా సంఘం అధ్యక్షులు, శల్యవైద్యులు ఎస్. చంద్రశేఖర్ రాజు తెలిపారు. పుత్తూరు పట్టణంలోని శ్రీ దర్మరాజుల స్వామి ఆలయంలో కరోనా కట్టడి చేయడానికి, వ్యాధి నిరోదక శక్తిని పెంచడానికి ఆయుర్వేదం ద్వారా మందును తయారుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. కరోనా సెకండ్ వేవ్ నేపథ్యంలో చాలామంది ప్రజలు కోవిడ్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తుచేశారు. కరోనా కట్టడి చేయాలంటే మనిషిలో వ్యాధి నిరోదక శక్తిని పెంచుకోవాలని తెలిపారు. మందును తయారు చేయడానికి, అలాగే తయరు చేసే విదానాన్ని వివరించారు. నెల్లూరు జిల్లా, కృష్ణపట్నం లోని ఆనందయ్య కోవిడ్ భాదితులకు ఇస్తున్న మందును, అదే పార్ములా ను ఉపయోగించి ఇక్కడే తయారుచేయునున్నట్ల ఆయన తెలిపారు. తయారుచేయునున్న మందు పూర్తిగా ఆయుర్వేదంతో కూడుకున్నదని, మనకు చుట్టు పక్కల దొరకే వస్తువులతోనే దీనిని తయారు చేయునున్నట్లు తెలిపారు. కాగ ఇది తయారు చేయడానికి సుమారు 10 గంటల పైన పడుతుందని తెలిపారు. పూర్తిగా తయారుచేసిన తరువాత పుత్తూరు మున్సిపల్, తహశీల్దారు, పోలీసులు ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా ఇవ్వడానికి సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కోవిడ్ బారిన పడి, వ్యాధి నిరోదక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ మందు బాగా పనిచేస్తుందని గుర్తు చేశారు. ఇప్పటికై ప్రభుత్వం ఆయుర్వేదాన్ని, ఆయుర్వేద వైద్యన్ని గుర్తించి తగిన విదంగా పోత్సహం ఇవ్వాలని కోరారు.

# పదో తరగతి పరీక్షలు రద్దు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్

ఎమ్మిగనూరు( విభారె) రాష్ట్రంలో కరోనా వేవ్ కొనసాగుతున్నందున పదో తరగతి పరీక్షలు రద్దు చేయాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ కమిటీ తరపున టిఎన్ఎప్ఎఫ్ అధ్యక్షుడు మాదిగ నాగరాజు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఎమ్మిగనూరు పార్టీ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు నాగరాజు, ఎ.సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ... కరోనా మహమ్మారి వ్యాప్తి రాష్ట్రంలో ఇంకా కొనసాగుతోందని, విద్యార్థుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని పదో తరగతి పరీక్షలను రద్దు చేసి, వారిని కరోనా బారిన పడకుండా కాపాడాలని ప్రభుత్వానికి సూచించారు. కేంద్ర ప్రభుత్వం సైతం కరోనాకు భయపడి సీబీఎస్ఈ పరీక్షలను రద్దు చేయడమే కాకుండా గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ రాష్ట్రాలు సైతం ఇంటర్ పరీక్షలను రద్దు చేసిందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించుకోవాలని తెలిపారు. పదో తరగతి పరీక్షలు రద్దు చేయాలని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు నారా లోకేష్ బుధవారం ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో కోరారని, వారి ఆవేదనను అర్థం చేసుకుని ప్రభుత్వం మొండి వైఖరితో కాకుండా ఆలోచన ధోరణీతో వ్యవహరించి పరీక్షలను రద్దు చేయాలని టిఎన్ఎస్ఎప్ కమిటీ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రస్తుతానికి పరీక్షలపై కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడటంలో, మెరుగైన వైద్యసేవలు అందించడంలో దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎప్ నాయకులు రాజశేఖర్, రామా నాయుడు, రంజిత్, ప్రవీణ్, నరేష్, సాయి, వినోద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు చారి మరణం తీరని లోటు

రాజమహేంద్రవరం( విభారె) సీనియర్ జర్నలిస్టు చారి మృతి జర్నలిజం రంగానికే కాకుండా వ్యక్తిగతంగా తనకు కూడా తీరనిలోటని రాజమహేంద్రవరం ఎంపి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం నగరంలోని మార్గాని ఎస్టేట్ ప్రాంగణంలో గల ఎంపి కార్యాలయంలో ముందుగా స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ విగ్రహానికి పూల మాలలువేసి, అనంతరం చారి చిత్ర పటానికి ఎంపి భరత్ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా

నిర్వహించిన సంతాప సభలో జర్నలిస్టు చారి తో ఆయనకున్న సాన్నిహిత్యం గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా చారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎంపి భరత్ రామ్ తెలియజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఈ సందర్భంగా చారి కుటుంబ సభ్యులకు ఎంపి భరత్ రామ్ అందజేశారు. తన వంతు సహాయాన్ని కూడా త్వరలో అందజేస్తానని ఎంపి తెలిపారు. కార్యక్రమంలో ఎపియు డబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి మండేలా శ్రీ రామ మూర్తి, పార్లమెంటరీ జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సున్నిపెంటలో అక్రమ మద్యం స్వాధీనం

కర్నూలు కర్నూలు జిల్లా శ్రీశైలం మండలం లింగలగట్టు సమీపంలో భారీగా తెలంగాణ మద్యం పట్టుకున్న సున్నిపెంట ఎస్.ఐ మల్లికార్జున ,సిబ్బంది తెలంగాణ నుంచి అక్రమంగా బైక్ పై మద్యం తరలిస్తున్నారు అని సమాచారం తెలియడంతో లింగలగట్టు సమీపంలోని అటవీశాఖ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు ఈ తనిఖీ చేస్తుండగా 140 క్వాటర్ బాటిళు ,,180 విస్కీ బాటిళ్లు మద్యం పట్టుకున్నారు ఒక బైక్స్ ని సీజ్ చేశారు అక్రమంగా మద్యం బాటిల్లు తీసుకొస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు వీరు ఇరువురులో ఒకరు శ్రీశైల దేవస్థానంలో సెక్యూరిటీలో విధులు నిర్వహిస్తున్న నరేంద్ర కాగా మరొకరు శ్రీశైలంలో స్థానిక వాలంటర్ శివరాం గా గుర్తించారు ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసిన సున్నిపెంట పోలీసులు ఆంధ్ర తెలంగాణ చెక్ పోస్ట్ లో అక్రమంగా తీసుకొస్తున్న తెలంగాణ మద్యం పై గట్టి నిఘా పెంచామని సున్నిపెంట ఎస్.ఐ మల్లికార్జున తెలిపారు.

# నిర్జీవంగా...డల్ గా ఉన్న చర్మాన్నిఆపిల్ ఫేస్ వాష్ తో గుడ్ బై చెప్పండి!



ఈ ప్రపంచంలోని ప్రతిఒక్కరి చర్మం భిన్నరకాలుగా ఉంటుంది. కొందరికి పొడి చర్మం ఉండగా, కొందరికి జిడ్డు చర్మం ఉంటుంది. కొందరికి మందపాటి దృడమైన చర్మం ఉంటే, కొందరికి అత్యంత సున్నితమైన చర్మం ఉంటుంది. క్రమంగా ప్రతి ఒక్కరూ వారి వారి చర్మ రకాల మీద ఆధారపడి ఉత్పత్తులను ఎన్నుకుంటూ ఉంటారు. మార్కెట్లో కొనుగోలు చేసే అనేక రకాల ఉత్పత్తులలోని రసాయనాల కారణంగా, అవి మీ చర్మానికి హాని కలిగించే అవకాశాలు అధికంగా ఉంటాయని సౌందర్య నిపుణులు, చర్మ వైద్యులు తరచుగా హెచ్చరిస్తూనే ఉంటారు. క్రమంగా సహజ సిద్దంగా ఇంట్లోనే అందుబాటులో ఉండే ఉత్పత్తులను, మన చర్మానికి ఏవిధంగా వినియోగించవచ్చునో కూడా తెలియబరుస్తున్నారు. ఇవి మీ చర్మానికి సహజసిద్ధమైన మెరుగులను, అందాన్ని ఇస్తూనే, చర్మాన్ని ఆరోగ్యకర స్థితిలో ఉంచుతాయి కూడా. చర్మ సంరక్షణ కోసం ఇంట్లోనే అందుబాటులో ఉండే ఉత్పత్తుల గురించి, ఇదివరకే మీరు ఎన్నో తెలుసుకుని ఉంటారు. అయితే, మీ చర్మ సంరక్షణలో భాగంగా ఎప్పుడైనా ఆపిల్స్ ఉపయోగించారా ? విటమిన్ సి ప్రధానంగా ఉంటూనే, అనేక ఇతరత్రా శక్తివంతమైన ఆవశ్యక పోషకాలను కలిగి ఉన్న ఆపిల్, ఆరోగ్యకరమైన చర్మానికి గొప్ప ఎంపికగా ఉంటుందని చెప్పబడింది. ఇవి మీ చర్మంలోని కొల్లాజెన్ను అరికట్టడానికి ఎంతగానో సహాయపడుతాయి. అంతేకాకుండా మెలనిన్ ఉత్పత్తిలో కూడా సహాయం చేస్తాయి. మీ చర్మం యొక్క రంగుకు బాధ్యత వహించే ముఖ్యమైన పిగ్మెంట్లను కూడా అందిస్తుందని చెప్పబడుతుంది. అన్నిటినీ మించి, మీ చర్మాన్ని కాంతివంతం చేయడంలో మరియు హైడ్రేట్ చేయడం, పోషణను అందించడానికి ఆపిల్స్ ఎంతగానో మీకు సహాయం చేస్తాయని మీకు ఇదివరకే తెలుసు. ఆపిల్స్, చర్మం మీది చారలను, సన్నటి గీతలను మరియు ముడతలను తగ్గించడం ద్వారా వృద్ధాప్య సంకేతాలను (యాంటీ ఏజింగ్ లక్షణాలు) దూరంగా ఉంచగలదు. అంతేకాకుండా, ఆపిల్స్ మీ చర్మాన్ని సాధ్యమైనంత వరకు ఎండ వలన కలిగే చర్మ నష్టం నుండి కాపాడుతుంది. మరియు సన్ టాన్, సన్ బర్న్ నుండి ఉపశమనాన్ని అందిస్తాయి. నిజానికి వాటి శీతలీకరణ లక్షణాలకు ధన్యవాదాలు చెప్పుకోక తప్పదు. అంతేకాకుండా, మొటిమల సమస్యలకు, డార్క్ స్పాట్స్, నల్ల మచ్చల చికిత్సలోనూ ఆపిల్ అత్యుత్తమంగా పనిచేస్తుందని చెప్పబడింది. ఆపిల్ మీ చర్మానికి గొప్ప టోనర్ వలె పనిచేస్తుంది. మరియు అన్ని చర్మ రకాలకు సిఫార్సు చేయబడుతుంది. ఇవి మీ చర్మాన్ని బిగుతుగా చేయడానికి, మీ చర్మం యొక్క పిహెచ్ లెవల్స్ సంతులనం చేయడానికి, పునరుద్ధరించడానికి మరియు నిర్వహించడానికి సహాయపడతాయి. ఇవి అధిక మోతాదులో చేరుతున్న జిడ్డును తగ్గించడంలో కూడా ఉత్తమంగా సహాయపడుతాయి. అదనంగా, ఆపిల్స్ కళ్ల సంరక్షణలో కూడా సమర్థవంతమైన పరిష్కారంగా భావిస్తారు. తరచుగా క్రమంతప్పకుండా వినియోగించిన ఎడల కంటి చుట్టూ ఉన్న డార్క్ సర్కిల్స్ తొలగించడానికి కూడా ఉత్తమంగా పనిచేస్తుందని చెప్పబడింది. టోనర్, స్క్రబ్, ఫేస్ మాస్క్ లేదా ఫేస్ వాష్ మొదలైన అనేక రకాల చర్మ సంరక్షణా పద్దతుల దృష్ట్యా ఆపిల్స్ వినియోగించవచ్చు. మీకిష్టమైన ఆపిల్ ఫేస్ వాష్ ఇంట్లోనే తయారు చేసుకునే విధానం గురించి తెలుసుకోవాలనుకుంటున్నారా? అయితే ఇక్కడ ఈ వ్యాసంలో ఆపిల్ ఫేస్ వాష్ తయారీ పద్దతులలో శీఘ్రమైన మరియు సులభమైన పద్దతిని పొందుపరచడం జరిగింది. మరిన్ని వివరాలకు వ్యాసంలో ముందుకు సాగండి. వఆపిల్ ఫేస్-వాష్ ఇంట్లోనే తయారుచేసే విధానం :కావలసిన పదార్థాలు :? 1 ఆపిల్? 2 టేబుల్ స్పూన్ల తేనె? 1 టేబుల్ స్పూన్ రోజ్ వాటర్? 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు? 1 టేబుల్ స్పూన్ జోజోబా ఆయిలతయారుచేసే విధానం :? ఆపిల్ను చిన్న ముక్కలుగా కట్ చేసుకుని, గుజ్జుగా మారే వరకు గ్రైండ్ చేయాలి. తర్వాత ఈ గుజ్జుని ఒక బౌల్లోనికి తీసుకోండి..? ఒక చిన్న గిన్నెలోనికి తేనెను తీసుకోండి.? తరువాత, తాజాగా సంగ్రహించిన కలబంద గుజ్జుని తేనెలో కలిపి, రెండు పదార్థాలను మిశ్రమంగా చేయండి.? ఈ మిశ్రమానికి కొంత రోజ్ వాటర్ జోడించి మరలా కలపండి.? చివరగా, ఈ మిశ్రమానికి కొంత జొజోబా నూనెను జోడించి, అన్ని పదార్థాలను బ్లెండ్ చేయండి.? ఇప్పుడు ఆపిల్ గుజ్జును తీసుకొని, మిశ్రమానికి జోడించి, ఒక స్థిరమైన మిశ్రమం తయారయ్యేంత వరకు అన్ని పదార్థాలను బాగుగా కలపండి.? ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్ లోనికి బదిలీ చేయండి. మరియు భవిష్యత్తు వినియోగం కొరకు చల్లని మరియు పొడిగా ఉండే ప్రదేశంలో నిల్వ చేయండి.? మీ ముఖాన్ని సాదా నీటితో శుభ్రపరచి, తర్వాత మీ చేతులలో కొంత ఆపిల్ ఫేస్ వాష్ తీసుకొని, మీ వేలికొనను ఉపయోగించి మీ ముఖానికి మసాజ్ చేయండి.? సుమారు నిమిషం పాటు మసాజ్ చేసి, కడిగేయాలి.? మీ ముఖాన్ని చల్లటి నీటితో శుభ్రపరచి, శుభ్రమైన టవల్తో ముఖంపై నీటిని తొలగించండి.? ఆశించిన ఫలితాల కోసం ప్రతిరోజూ ఈ ఆపిల్ ఫేస్ వాష్ని అనుసరించండి.? ఇది సహజ సిద్ధమైన ఫేస్ వాష్ అయినందువలన, ఎటువంటి హానికరమైన రసాయనాలను కలిగి ఉండదు.?

## 25 ఏళ్ల కిందటి గంగూలీ రికార్డును బద్దలుకొట్టిన న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్

లండన్: ఇండియన్ టీమ్ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ పేరిట 25 ఏళ్లుగా ఉన్న ఓ అరుదైన రికార్డు ఇప్పుడు కనుమరుగైంది. ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ డెవోన్ కాన్వే ఈ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. క్రికెట్ మక్కాగా భావించే లార్డ్స్‌లో టెస్ట్ అరంగేట్రం చేయడమే కాకుండా సెంచరీ బాదిన ఆరో బ్యాట్స్‌మన్‌గా కాన్వే నిలిచాడు. ఈ క్రమంలో గంగూలీ రికార్డును అధిగమించాడు. గంగూలీ 1996లో ఇదే లార్డ్స్‌లో టెస్ట్ అరంగేట్రం చేసి 131 పరుగులు చేశాడు. లార్డ్స్‌లో టెస్ట్ అరంగేట్రంలోనే అత్యధిక పరుగులు చేసిన రికార్డును గంగూలీ క్రియేట్ చేశాడు. అయితే తాజాగా కాన్వే మాత్రం ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్ తొలి రోజే 136 పరుగులతో నాటౌట్‌గా నిలిచి గంగూలీ రికార్డును బ్రేక్ చేశాడు.

# మోస్ట్ డిజైరబుల్ ఉమెన్ విజేతగా స్టార్ హీరోయిన్ షాకిచ్చిందా..??



సౌత్ యాక్ట్రెస్ నుండి ప్రస్తుతం నేషనల్ క్రష్ గా మారింది కన్నడ బ్యూటీ రష్మిక మందన. ఛలో మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఈ భామ.. ఇండస్ట్రీలోకి వచ్చిన కొద్దికాలంలోనే సూపర్ క్రేజ్ దక్కించుకొని కుర్రకారు ఫేవరేట్ హీరోయిన్ అయిపోయింది. ఆ తర్వాత గీతగోవిందం సరిలేరు నీకెవ్వరు. భీష్మ లాంటి వరుస సూపర్ హిట్స్ ఖాతాలో వేసుకొని సూపర్ ఫామ్ కొనసాగిస్తోంది. ఇటీవలే cసుల్తాన్c సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలో అరంగేట్రం చేసింది. మొదటి ప్రయత్నంలోనే అమ్మడు తమిళ ప్రేక్షకులను ఆకట్టుకుంది. రష్మిక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. అమ్మడు సోషల్ మీడియాలో తన సినిమా విషయాలతో పాటు వ్యక్తిగత విషయాలను కూడా అభిమానులతో షేర్ చేసుకుంటుంది. అమ్మడికి సోషల్ మీడియా ఫాలోయింగ్ కూడా మిలియన్స్ లో ఉంది. ప్రస్తుతం రష్మిక అంటే.. కేవలం టాలీవుడ్ కోలీవుడ్ హీరోయిన్ కాదు.. ఇప్పుడు నేషనల్ క్రష్ గా బాలీవుడ్ లో కూడా పాగా వేయబోతుంది. తాజాగా అమ్మడు మరో రికార్డు నమోదు చేసింది. బెంగుళూరు టైమ్స్ మోస్ట్ డిజైరబుల్ ఉమెన్ 2020గా రెండోసారి రష్మిక ప్రథమ స్థానంలో నిలిచింది. కానీ రష్మిక మోస్ట్ డిజైరబుల్ ఉమెన్ అంటే కన్నడ ప్రేక్షకులు ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే ఈ మధ్యకాలంలో అమ్మడు కన్నడలో సరిగా సినిమాలు చేయడం లేదు. అలాగే బెంగళూరులో పెద్దగా పేరు కూడా వినిపించడం లేదు. కానీ ఇవన్నీ లేకుండానే అమ్మడు మోస్ట్ డిజైరబుల్ ఉమెన్ అయ్యేసరికి ఫ్యాన్స్ కూడా షాక్ తో పాటు ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం రష్మిక స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ సరసన పుష్ప మూవీలో నటిస్తుంది. పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమాతో అమ్మడు నేషనల్ వైడ్ క్రష్ అనే పేరుతో పాటు నేషనల్ వైడ్ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకోనుంది. అడవిలో గంధపు చెక్కల స్మగ్లింగ్ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో రష్మిక గిరిజన యువతిగా కనిపించనుంది. అలాగే శర్వానంద్ సరసన "ఆడాళ్ళూ మీకు జోహార్లుcc మూవీ కూడా చేస్తుంది. ఇవేగాక త్వరలోనే అమ్మడు బాలీవుడ్లో cమిషన్ మజ్నుc.. గుడ్ బై సినిమాలతో అరంగేట్రం చేసేందుకు సిద్ధం అవుతోంది.




# ఆ చిన్నారి ప్రేమ.. నా గుండెను తాకింది: చిరంజీవి

ccచిన్నారి అన్షీ చేసిన పని తను చూపిన ప్రేమ.. నా గుండెను తాకిందిcc అంటూ మెగా ప్రశంసలు కురిపించారు చిరంజీవి. ఇంతకీ ఆ బేబీ ఏం చేసిందనేగా మీ డౌట్. తన చిట్టి గుండెలో ప్రపంచంపై మనుషులపై ఎంత ప్రేమ ఉందో చాటుకుంది. జూన్ 1న బేబీ అన్షీ ప్రభల బర్త్ డే. తన పుట్టిన రోజు సెలబ్రేషన్స్ కోసం తల్లిదండ్రులు ఖర్చు చేద్దామనుకున్న డబ్బులతోపాటు తాను కొంత కాలంగా దాచుకున్న డబ్బులను సైతం మెగాస్టార్ ఆక్సీజన్



బ్యాంకుల నిర్వహణ కోసం ఇచ్చేసింది. ఆ పాప చేసిన పనికి ముగ్ధుడయ్యారు చిరంజీవి. ఈ మేరకు ఓ వీడియో ద్వారా ఆ చిన్నారిని అభినందించారు. ఆ వీడియోలో ccశ్రీనివాస్ శ్రీమతి హనీ గార్ల చిన్నారి కూతురు పేరు అన్షీ ప్రభల. జూన్ 1న తన బర్త్ డే. తాను దాచుకున్న డబ్బులతోపాటు తన పుట్టిన రోజుకు అయ్యే ఖర్చులను కూడా చిరంజీవి ట్రస్ట్ తలపెట్టిన చిరంజీవి ఆక్సీజన్ బ్యాంక్స్ కోసం ఇచ్చేసింది. ఈ సందర్భంగా తనేం అంటుందంటే.. తన చుట్టూ ఉన్న ప్రపంచం బాగున్నప్పుడే అది నిజమైన సంతోషం అని. ఆ చిన్నారి ఆలోచనకు మంచి మనసుకు తను వ్యక్తం చేసిన ప్రేమకు నిజంగా ముగ్ధుడినయ్యాను. అన్షీ చూపిన స్పందన నా హృదయాన్ని తాకింది. వండర్ ఫుల్ కిడ్.. గాడ్ బ్లెస్ యూ అన్షీ. హ్యాపీ బర్త్ డే.. లవ్యూ డార్లింగ్cc అని అన్నారు చిరు




# ఈ సింగిల్ చిన్నోడే అంటూ పాగల్ న్యూ సాంగ్ ప్రోమో!

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో సినిమాల మేకింగ్ స్టైల్ మెల్లగా మార్పు చెందుతోంది. ఎందుకంటే ఇదివరకు ప్రతి ఏడాదికి ఒకే సినిమా రిలీజ్ చేసే హీరోలు.. కరోనా మహమ్మారి ఇచ్చిన షాక్ తో స్పీడ్ పెంచేసారు. ప్రస్తుతం ఒక్కో హీరో ఏడాదికి రెండు మూడు సినిమాలు కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నారు. ఇంకా డైరెక్టర్స్ విషయం చెప్పక్కర్లేదు. ఎందుకంటే ఎప్పుడైతే సినీ ఇండస్ట్రీలో పోటీ అనేది కనిపిస్తుందో అప్పుడే మేకర్స్ కూడా వేగం పెంచేస్తారు. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీనే కాదు టోటల్ సౌత్ ఇండస్ట్రీలో మనం ఈ మార్పును చూడవచ్చు. ఒక్కోసారి హీరోలే డైరెక్టర్స్ అయిపోవచ్చు.. కొరియోగ్రాఫర్స్ హీరోలుగా మారొచ్చు. ప్రస్తుతం నటుడి నుండి దర్శకుడుగా మారిన cఫలకనుమా దాస్c అదే విశ్వక్ సేన్ హీరోగా తెరకెక్కుతున్న కొత్త సినిమా పాగల్. హిట్ అనే ఇన్వెస్టిగేషన్ హిట్ తర్వాత రూట్ మార్చి లవ్ స్టోరీతో సిద్ధం అవుతున్నాడు విశ్వక్. ఇప్పటికే ఈ సినిమా పోస్టర్స్.. లిరికల్ సాంగ్స్ తో ప్రేక్షకులలో సినిమా పై మంచి బజ్ క్రియేట్ చేశారు. అయితే ఈ సినిమాలో ఆల్రెడీ ఇద్దరు హీరోయిన్స్.. సిమ్రాన్ చౌదరి మేఘ లేఖలతో రొమాన్స్ చేస్తున్నాడు విశ్వక్. అదేవిధంగా ఈ సినిమాలో మంచి యూత్ ఫుల్ రొమాంటిక్ సన్నివేశాలు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవలే తాజాగా పాగల్ సినిమాలో మరో హీరోయిన్ చేరింది. ఆ భామ ఎవరో కాదు నివేత పేతురాజ్. ఈ సినిమాలో నివేతతో కూడా విశ్వక్ రొమాన్స్ చేయనున్నాడని టాక్. వీరిద్దరి మధ్య ఓ రొమాంటిక్ సాంగ్ ఇటీవలే రిలీజ్ చేశారు. తాజాగా ఈ సినిమా నుండి మరో సింగిల్ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు మేకర్స్. cఈ సింగిల్ చిన్నోడేc అనే టైటిల్ తో జూన్ 2న సాయంత్రం 5గంటలకు లిరికల్ సాంగ్ రిలీజ్ చేయనున్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190